తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
21 జూన్ 2024
సంపుటి : 02
సంచిక : 18
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# వ్యవస్థలను బీజేపీ కబ్జా చేసింది





- కబ్జా చేయడం వల్లే పేపర్ లీకేజీలు
- బీజేపీ ప్రతి పదవికి తమ వ్యక్తులను పెడుతుంది
- విద్యా వ్యవస్థను ఒక సంస్థ కబ్జా చేసింది
- కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ విమర్శలు

తరంగాలు-న్యూఢిల్లీ

దేశంలో కొనసాగుతున్న నీట్, యూజీసీ-నెట్ వివాదంపై కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ గురువారం కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. అన్ని వ్యవస్థలను భారతీయ జనతా పార్టీ స్వాధీనం చేసుకున్నందున అన్ని పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. మెడికల్ ఎంట్రన్స్ ఎగ్జామ్ నీట్‌పై తీవ్ర దుమారం రేగుతున్న నేపథ్యంలో, పరీక్షల సమగ్రత దెబ్బతినే అవకాశం ఉందన్న నేపథ్యంలో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ -మిగతా 2 లో




# నీట్ పేపర్ లీకేజీ బట్టబయలు

- మాకు ముందే అందిందన్న విద్యార్థి
- 30 లక్షలకు కొనుగోలు చేసినట్లు సమాచారం
- పోలీసుల ముందు ఒప్పకున్న అరెస్టయిన విద్యార్థి
- మరోమారు సుప్రీంలో విచారణ..అన్ని కేసులు సుప్రీంకు బదిలీ
- కేంద్రం, ఎన్‌టీఏకు నోటీసులు జారీ

తరంగాలు-న్యూఢిల్లీ,

దేశంలో వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్- యూజీ ప్రవేశపరీక్ష 2024 లో అక్రమాలు జరిగినట్లు వస్తోన్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బిహార్‌లో ఈ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు సమాచారం రాగా.. కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ దీన్ని తోసిపుచ్చింది. అయితే, పేపర్ లీక్ నిజమేనని తాజాగా బయటికొచ్చింది. ముందురోజు రాత్రే నీట్ ప్రశ్నపత్రం తమకు అందిందని బిహార్‌లో అరెస్టయిన కొందరు విద్యార్థులు పోలీసుల ఎదుట అంగీకరించారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై దర్యాప్తునకు బిహార్ ప్రభుత్వం సిట్‌ను -మిగతా 2 లో



# తెలంగాణ గుండెచప్పుడు జయశంకర్ సార్

- వర్ధంతి సందర్భంగా సిఎం రేవంత్ సంస్మరణ

హైదరాబాద్,

తెలంగాణ సిద్దాంత కర్త, జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి జూన్ 21సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆయనను స్మరించుకున్నారు. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బతికిన మహానుభావుడు జయశంకర్ అని సీఎం అన్నారు. సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి -మిగతా 2 లో


# సింగరేణిపై కాంగ్రెస్,బిజెపిల కుట్రలు

- వేలం పాటలను ఎందుకు అడ్డుకోరు
- గతంలో బొగ్గు గనుల వేలం పెట్టవద్దని మోదీకి రెవంత్‌రెడ్డి లేఖ రాశారు.
- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడం వల్లే నష్టాల్లోకి వెళ్లింది.
- కాంగ్రెస్, బీజేపీ కలిసి సింగరేణిని ఖతం చేసే ప్రయత్నం



తరంగాలు-హైదరాబాద్,

సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా.. ఉద్దేశ పూర్వకంగా కుట్ర జరుగుతోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆనాడు 16 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రంలో నిర్ణయాత్మకంగా ఉంటామని కేసీఆర్ చెబితే.. -మిగతా 2 లో



# నైరుతి ముందే వచ్చినా.. కానరాని వర్షాలు

కేవలం 20శాతం మాత్రమే నమోదు

హైదరాబాద్,

నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది దేశంలోకి ముందుగానే ప్రవేశించినా వర్షాలు మాత్రం అంతంతగానే కురుస్తున్నాయి. ఇప్పటికీ ఎండవేడిమి, ఉక్కపోత తగ్గడం లేదు. ఇప్పటి వరకు 20శాతం తక్కువ వర్షపాతం నమోదైనట్టు -మిగతా 2 లో

# సింగరేణిని కాపాడుకుంటాం



- అవసరమైతే ప్రధానిని కలుస్తాం
- వేలదిమంది కొంగుబంగారం సింగరేణి
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం, సింగరేణిని కాపాడుకునేందుకు ప్రధానిని కలుస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విపక్షనేతలను కలుపుకుని వెళ్లి కలసి పరిస్థితిని వవరిస్తామని అన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి..ఈ సంస్థ తెలంగాణకు తలమానికమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క -మిగతా 2 లో

# గ్రూప్ ఉద్యోగాల అభ్యర్థులు ధర్నా

- ఖాళీ పోస్టులను భర్తీ చేయండి
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ ధర్నా



హైదరాబాద్,గ్రూప్-2 ఖాళీలను 2వేలు, గ్రూప్-3 పోస్టులను 3వేలు పెంచాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గ్రూప్ ఉద్యోగాల అభ్యర్థులు, నిరుద్యోగ యువత గురువారం ధర్నా చౌక్ వద్ద భారీ నిరసనకు దిగారు. రాష్ట్రవ్యాప్తంగా వేదిక వద్దకు చేరుకున్న నిరసనకారులు గ్రూప్-1 మెయిన్ పరీక్షకు అభ్యర్థుల ఎంపికను 1:50 నిష్పత్తిలో కాకుండా 1:100 నిష్పత్తిలో పరిగణించాలని -మిగతా 2 లో

# సింగరేణిపై కాంగ్రెస్,బిజెపిల కుట్రలు

(మొదటి తరువాయి)

వాటితో ఏం చేస్తారని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. 16 ఎంపీ సీట్లు వచ్చిన తెదేపా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో భాజపా, కాంగ్రెస్‌కు చెరో 8 సీట్లు ఉన్నాయి. బొగ్గు గనుల వేలం పెట్టవద్దని గతంలో పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఒడిశాలో రెండు గనులను వేలం లేకుండా నైవేలీ లిగ్నైట్‌కు అప్పగించారు. అలాగే గుజరాత్‌లో రెండు ప్రభుత్వ రంగ సంస్థలకు 2015లో వేలం లేకుండానే నేరుగా నాలుగు గనులు కేటాయించారు. తమిళనాడులో కూడా బొగ్గు గనులను వేలం నుంచి మినహాయించాలని ఆ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు అన్నామలై కేంద్ర మంత్రిని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడం వల్లే నష్టాల్లోకి వెళ్లింది. ఛత్తీస్‌గఢ్‌లోని బైలదిల్ల అనే గనిని క్యాప్టివ్ మైన్ కింద కేటాయించాలని వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ అడిగితే కేంద్రం ఇవ్వలేదు. ఆప్షన్‌లో అదానీకి అప్పగించింది. సొంతగని లేకపోవడంతో నష్టాల్లోకి వెళ్లిన విశాఖ ఉక్కును అమ్మాలని చూశారు. ఇప్పుడు సింగరేణి విషయంలో కూడా అదే విధమైన వ్యూహం



అలవంబించబోతున్నారు. ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న కుట్ర ఇది. 2021 డిసెంబరు 11 నాడు సింగరేణికి కోల్ బ్లాక్స్ కేటాయించాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి వైఖరి ఎందుకు మారింది? వేలంలో పాల్గొంటామని ఇప్పుడు చెబుతున్నారు. తెలంగాణలోని బొగ్గు గనులు వేలం వేయకుండా ఇప్పటి వరకు భారాస రక్షణ కవచంలా నిలిచిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి సింగరేణిని ఖతం చేసే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బొగ్గు గనుల యాక్షన్‌ను ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. 16ఎంపీల పవర్ ఏంటో ఏపీని చూస్తే తెలుస్తుందని ఉద్ఘాటించారు. రేవంత్ ఎందుకు ఆపడం లేదు. కేసుల భయమా? అని ఎద్దేవా చేశారు. అందుకే 16ఎంపీలు గెలిపించాలని ప్రజలను కోరామన్నారు. సింగరేణి మెడ మీద కేంద్రం కత్తి పెడితే సీఎం రేవంత్ ఆ కత్తికి సాన పడుతున్నారని సెటైర్లు విసిరారు. సింగరేణికి ప్రమాదం వస్తే కాపాడేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. సింగరేణిని కార్పొరేట్ గద్దలకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నిర్ణయాన్ని అడ్డుకుంటామన్నారు. వేలంలో పాల్గొనే వారు ఆలోచించాలని కోరారు. ఈ నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఒరిస్సా, గుజరాత్‌లో ప్రభుత్వ సంస్థలకు ఇచ్చి ఇక్కడ సింగరేణికి బొగ్గు బ్లాక్స్ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సింగరేణి వేలంలో ఎందుకు పాల్గొనాలని నిలదీశారు.

# నీట్ పేపర్ లీకేజీ బట్టబయలు

(మొదటి తరువాయి)

ఏర్పాటుచేసింది. ఇందులోభాగంగానే ఇప్పటివరకు 14 మందిని అరెస్టు చేశారు. వీరిలో బిహార్ ప్రభుత్వ విభాగంలో పనిచేసే ఓ జూనియర్ ఇంజినీర్‌తో పాటు ముగ్గురు నీట్ అభ్యర్థులు కూడా ఉన్నారు. వీరిలో ఓ అభ్యర్థి జూనియర్ ఇంజినీర్‌కు స్వయానా మేనల్లుడు కావడం గమనార్హం. రాజస్థాన్‌లోని కోటాలో నీట్‌కు ప్రిపేర్ అవుతున్న నాకు మామయ్య ఫోన్ చేశారు. పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేశానని, ఇంటికి రమ్మని పిలిచారు. నీట్ పరీక్ష మే 5 తేదీకి ఒక రోజు ముందు అంటే మే 4వ తేదీ రాత్రి నా స్నేహితులను తీసుకుని నేను మామయ్య వద్దకు వెళ్లాను. అక్కడ నాకు నీట్ ప్రశ్నపత్రం, ఆన్సర్ షీట్ ఇచ్చారు. రాత్రంతా వాటిని మేం బట్టీపట్టాం. మరుసటి రోజు పరీక్షా కేంద్రానికి వెళ్లిన తర్వాత ప్రశ్నపత్రాన్ని చూస్తే.. ముందు రోజు మామయ్య ఇచ్చిన పేపర్‌తో పూర్తిగా మ్యాచ్ అయ్యింది' అని ఆ నీట్ అభ్యర్థి పోలీసులకు వెల్లడించాడు. ఇదే విషయాన్ని లిఖిత పూర్వకంగా రాసిచ్చాడు. దీంతో నీట్ అక్రమాల వ్యవహారం మరింత తీవ్రమైంది. మరోవైపు, నీట్ పరీక్షలో అవకతవకలపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై పలు హైకోర్టుల్లో జరుగుతున్న విచారణలపై అత్యున్నత న్యాయస్థానం స్టే విధించింది. అన్ని పిటిషన్లను సుప్రీంకు బదిలీ చేయాలని జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ కోరడంతో ధర్మాసనం ఈ ఉత్తర్వులిచ్చింది. ఇదే సమయంలో నీట్ యూజీ 2024 పరీక్ష రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని కేంద్రం, ఎన్‌టీఏకు నోటీసులు జారీ చేసింది. అయితే నీట్ కౌన్సెలింగ్ ప్రక్రియను ఆపేది లేదని న్యాయస్థానం పునరుద్ఘాటించింది.నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై నివేదిక ఇవ్వాలని బిహార్ ఆర్థిక నేరాల దర్యాప్తు విభాగాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఆ రాష్ట్రంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని వార్తలు వచ్చిన నేపథ్యంలో బుధవారం కేంద్రం ఈ ఆదేశాలిచ్చింది. ప్రశ్న పత్రం లీకేజీతోపాటు మరిన్ని అక్రమాలు జరిగాయనే ఆరోపణలొచ్చాయి.

# సింగరేణిని కాపాడుకుంటాం

(మొదటి తరువాయి)

అన్నారు. సింగరేణి బంద్ అయిపోతే ఆ ప్రాంతంలో ఉన్న వేలాది మంది ఉద్యోగాలు పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంస్థ కోసం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనీ కలుస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల వారిని కలుపుకుని ప్రధానిని కలుస్తామని తెలిపారు. తెలంగాణ ఆస్తులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తాం, రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాల కోసం తాము ఈ పని చేస్తామని తెలిపారు. ఇవన్నీ రాష్ట్ర ప్రయోజనాల కోసం చేస్తున్నావేనని అన్నారు. తమకు మద్దతు తెలిపిన సీపీఐ, మిగతా రాజకీయ పార్టీలను కలుపుకుని మోదీ దగ్గరకు వెళ్తామని వివరించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం మల్లు భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరానికి సంబంధించి, రాష్ట్ర, దేశ ప్రజలకు తెలియాలని కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల అవసరాలు గురించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం వేలంమొదలు పెడుతుందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో వేలం జరగబోతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు రాష్ట్రాన్ని పాలించింది. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులకు విఘాతం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం మాటలు ఉన్నాయి. దాదాపు నలభై రెండు వేల మంది ఉద్యోగస్తులు నేరుగా సింగరేణిలో పని చేస్తున్నారు, 26 వేల మంది ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తున్నారు. ఇన్ని



వేల మందికి ఉద్యోగాలు కల్పించే సంస్థ గురించి రాష్ట్ర ప్రజలకు తెలియాల్సి ఉంది. 40 బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. ఇప్పుడు ఉత్పత్తి అవుతున్న 70 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి 2026 కి పూర్తిగా పడిపోతుంది. బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని 2031, 32 వరకు నిలబెట్టుకోవాలన్న సింగరేణి కొత్త బొగ్గు గనులను సంపాదించుకోవాలి. లేదా సింగరేణి అనేది చరిత్రలా నిలిచిపోతుంది. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టి, నేరుగా జీ 2 జీ చేయాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ 1957 చట్టం ప్రకారం సవరణ తీసుకుని వచ్చి దేశంలో ఉన్న బొగ్గు గనులు అన్నింటినీ ఆక్షన్ ద్వారా నిర్వహించే విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇకపోతే తెలంగాణ ప్రయోజనాల గురించి బీఆర్ఎస్ మాట్లాడటం సరికాదని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టిన బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ ఇప్పుడు మేము పదేళ్లు సింగరేణిని కాపాడమని మాట్లాడుతున్నారు. 2021 అక్టోబర్ 29వ తేదీన ఒక సమావేశం ఏర్పాటు చేశారు. నవంబర్ 5 న గత సీఎం కేసీఆర్ ఒక కోర్ కమిటీ నిర్వహించారు. కేసీఆర్ గోదావరి ప్రాంతాల గనులు తీసుకోకూడదని ఆదేశాలు జారీ చేశారు. రెండు కంపెనీలు బీఆర్ఎస్ పార్టీకి దగ్గరి వాళ్లవి కాబట్టి సింగరేణికి కాకుండా వాళ్లకు ఇచ్చేశారు. ఒరిస్సాలో బల్క్ ఈ బ్లాక్ అని ఉంది. దాని ఒక్కదానికి బిడ్ వేయాలని ప్రయత్నం చేశారు. ఇప్పుడు కూడా తెలంగాణ మీద ప్రేమ ఉన్నట్లు బీజేపీ మంత్రులు మాట్లాడుతున్నారు. తెలంగాణలో తలమానికంగా ఉన్న ఈ శాఖ మీ దగ్గరకు వచ్చింది. సింగరేణి తరఫున రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలుస్తాం.రాష్ట్రంలో నిజంగా సమయం తీసుకుని ప్రధానిని, కిషన్ రెడ్డిని అందరం కలిసి కలుద్దాం. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా 0.5 పర్సంట్ చూపించి కేంద్ర ప్రభుత్వాన్ని కోరతాం. ఆ రెండు బ్లాక్‌లు కూడ మేము అడుగుతాం ఆ రెండు సంస్థల సమయం కూడా మించి పోయింది కాబట్టి వాటిని ఇతర కంపెనీలకు ఆక్షన్ పెట్టకుండా అడుగుతాం. ఎవరో వ్యక్తి అంటున్నాడు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్ కానీ ఇంకా ఎవరైనా మాట్లాడటానికి, చర్చకు కాగితాలతో రావాలని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

# వ్యవస్థలను బీజేపీ కబ్జా చేసింది

(మొదటి తరువాయి)

యూజీసి ని ని రద్దు చేయాలని ఆదేశించిందన్నారు. ఈ విషయాన్ని సీబీఐకి అప్పగించిందన్నారు రాహుల్ గాంధీ. బీజేపీ ప్రతి పదవికి తమ వ్యక్తులను పెడుతుందని, అందుకే ఈ లీకులు జరుగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థను ఒక సంస్థ కబ్జా చేసిందని ప్రతి పోస్ట్‌లో వారి వ్యక్తులను ఉంచారన్నారు ఆయన. దానిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో విద్యాసంస్థలను స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అసలు భారతదేశంలో స్వతంత్ర విద్యా వ్యవస్థ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్థం చేశారు. వైస్ ఛాన్సలర్లను మెరిట్ ఆధారంగా నియమించాలని కానీ ప్రభుత్వం తమ వారని ఆ పదవుల్లో కూర్చోబెడుతోందని అన్నారు. బీజేపీ విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిందన్నారు. బీజేపీ విద్యావ్యస్థలోకి చొచ్చుకుపోయిందని అందుకే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు రాహుల్ గాంధీ. నోట్ల రద్దు ద్వారా ప్రధాని మోదీ ఆర్థిక వ్యవస్థను ఎలా కుప్పకూల్చారో ఇప్పుడు విద్యావ్యవస్థను అలానే చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్న పత్రలా లీకేజీకి ఎవరు బాధ్యత వహిస్తారని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఒక్కో పరీక్షకు ఒక్కో నిబంధన పెడుతున్నారని.. ఇది ఏమాత్రం సమంజసం కాదని అన్నారు. లీకేజీపై విద్యార్థులు రోడ్డెక్కారని.. వెంటనే నీట్ పరీక్షను రద్దు చేయాలన్నారు రాహుల్ గాంధీ.

# తెలంగాణ గుండెచప్పుడు జయశంకర్ సార్

(మొదటి తరువాయి)

చాటడంతో పాటు జనాన్ని జాగృతం చేయటంలో ఆయన కీలక పాత్ర పోషించారని, తుది శ్వాస వరకు తెలంగాణ కోసమే పరితపించారని గుర్తు చేసుకున్నారు. అందుకే తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తన అనుభవాన్ని మొత్తం తెలంగాణకు ధారపోసి, రాష్ట్ర ఏర్పాటుకు ముందే అన్ని రంగాల్లో రాష్ట్రానికి ఉన్న ఉజ్వల భవిష్యత్తును వీక్షించిన స్వాప్నికుడు జయశంకర్ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లోనే ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామం అక్కంపేటను రెవెన్యూ విలేజ్‌గా ప్రకటించిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# గ్రూప్ ఉద్యోగాల అభ్యర్థులు ధర్నా

(మొదటి తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశాబ్దం విరామం తర్వాత గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైనందున, 563 గ్రూప్-ఐ పోస్టుల భర్తీలో ప్రభుత్వం తమకు తగిన అవకాశం కల్పించాలని ఆశావహులు కోరుతున్నారు. గ్రూప్-%×× , ×××% పరీక్షలను డిసెంబర్ వరకు వాయిదా వేయడం, ప్రభుత్వ , స్థానిక సంస్థల పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం కోసం మెగా డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ నోటిఫికేషన్, %+ూ% 46 ను రద్దు చేయడం , రెసిడెన్షియల్ విద్యా సంస్థల రిక్రూట్‌మెంట్‌కు ఎంపికైన అభ్యర్థులకు రిలింక్విష్‌మెంట్ ఎంపికను అందించడం. నిరుద్యోగ యువత లేవనెత్తిన ఇతర డిమాండ్లు. నల్గొండ నుంచి వచ్చిన సింధూజ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత నిరుద్యోగ యువత సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని తెలిపారు. "మేము రాహుల్ గాంధీతో లేవనెత్తిన అదే డిమాండ్లు , ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వాటిని పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ నినాదం %-% మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి %-% అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతను ఆకర్షించడానికి ఎరగా ఉపయోగించారు , ఇప్పుడు వారు తప్పిపోయారు, "అని ఆమె అన్నారు.

# నైరుతి ముందే వచ్చినా.. కానరాని వర్షాలు

(మొదటి తరువాయి)



భారత వాతావరణ విభాగం ఐఎండీ వెల్లడించింది. జూన్ 12-18 మధ్య రుతుపవనాల కదలికల్లో పెద్దగా పురోగతి కనిపించలేదని పేరొన్నది. రానున్న 3-4 రోజుల్లో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, కోస్తాంధ్ర, బీహార్, జార్కండ్‌లో పరిస్థితులు అనుకూలంగా మారనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.జూన్ 1-18 మధ్య భారత్‌లో 64.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు ఐఎండీ వెల్లడించింది. సాధారణంగా ఈ సమయంలో సగటున 80.6 మిమీ వర్షపాతం కురవాల్సి ఉందని తెలిపింది. జూన్ 1నుంచి భారత వాయువ్య ప్రాంతంలో 10.2 మిమీ (సాధారణం కంటే 70శాతం తకువ), మధ్య భారత్‌లో 50.5మిమీ (సాధారణం కంటే 31శాతం తకువ), దక్షిణాదిలో 106.6 మిమీ (సాధారణం కంటే 16శాతం అధికం), తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో 146.7మిమీ అంటే సాధారణం కంటే 15శాతం తక్కువ వర్షపాతం నమోదైనట్టు ఐఎండీ పేరొన్నది.జూన్ దేశవ్యాప్తంగా సాధారణం కంటే తకువ వర్షపాతమే నమోదవుతుందని ఐఎండీ అంచనా వేసింది. దక్షిణాది, ఈశాన్య రాష్టాల్లో్ర సాధారణం, అంతకంటే ఎకువ, వాయువ్యం, మధ్య భారత్‌లో సాధారణం కంటే తకువ వర్షపాతం నమోదు కావచ్చని పేరొన్నది.

# జర్నలిస్టులకు 23 ఎకరాల స్థలం కేటాయిస్తాం

-వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తా
-జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
-టీయుడబ్ల్యూజె (టీజేఎఫ్)నేతలకు హామీ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం 23 ఎకరాల స్థలాన్ని కేటాయించి...వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు.ఖమ్మంలోని కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో గురువారం కలెక్టర్ ను అభినందించేందుకు వెళ్లిన టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) ప్రతినిధి బృందానికి ఇండ్ల స్థలాలు ఇస్తామని ముజామ్మిల్ ఖాన్ హామీ ఇచ్చారు.దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఇండ్ల స్థలాల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా...ఎట్టి పరిస్థితుల్లో ఈసమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు.జీఓ నెమబెర్ 147 ప్రకారం ప్రభుత్వం 23 ఎకరాల 2 గుంటల భూమిని కేటాయించిందని పేర్కొన్నారు. అందులో 8 ఎకరాల భూమి అత్యధిక మార్కెట్ విలువ కలిగి ఉన్నందున ప్రత్యేమ్నాయ భూమిని పరిశీలిస్తున్నామన్నారు. ఆర్డీవో,తహసీల్దార్ లు,సర్వేయర్ లతో చర్చిస్తున్నట్లు తెలిపారు.అదే ప్రాంతంలో మరో రెండు సర్వే నెంబర్ లలోని భూమి కి మార్కెట్ వ్యాల్యూ తక్కువగా ఉన్న 8 ఎకరాల భూమిని గుర్తించినట్లు పేర్కొన్నారు.23 ఎకరాల భూమిని ఏకకాలంలో జర్నలిస్టులకు భూమి కేటాయిస్తామని తెలిపారు. నూతన కలెక్టర్ గా మొదటి ప్రాధాన్యత జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.మరో 20 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం భూముల మార్కెట్ విలువను పెంచే అవకాశం ఉన్నందున ఈసమస్యను వేగవంతం గా పరిష్కరించనున్నట్లు తెలిపారు.కలెక్టర్ ను కలిసిన వారిలో టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రారవి,ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్,జి.ప్రశాంత్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ముత్యాల కోటేశ్వరరావు, టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజనీకాంత్,ఉపాధ్యక్షులు దుంపల భాస్కర్,మందుల ఉపేందర్,అడేపు ఉపేందర్,టెంజూ టౌన్ అధ్యక్షులు ఎలమందల జగదీష్,ఉపాధ్యక్షులు నరాని సాయి,సాయి కార్తీక్,గువ్వల రాజు,గణేష్,వీడియో జర్నలిస్టు సంఘం నాయకులు సాక్షి సతీష్,భూక్య గణేష్,కల్లూరి గణేష్,లంక సునీల్,దేవేందర్,... ఖమ్మం ప్రెస్ క్లబ్ నేతలు తోట గణేష్,వెంపటి నాయుడు,మోదుగు శ్రీధర్,బి.అప్పారావు,ఫోటోగ్రాఫర్స్ సాక్షి రాజు,వల్లభనేని రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మధ్య జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవం..!



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మాజీ సీఎల్పీ నాయకులు, మాజీ మంత్రివర్యులు, కుందూరు జానారెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవం గురువారం మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ పార్కు స్కూల్లో కేక్ కట్ చేసి జరిపారు.అమంతరం స్కూలు పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులను పంచడం జరిగింది. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి జేఏసీ చైర్మన్ గా జానారెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, కెప్టెన్ గా దేశానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల పగిడి రామలింగయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, కౌన్సిలర్లు ఖాదర్, ఉదయ్ భాస్కర్, మలగం రమేష్, కాంగ్రెస్ నాయకులు సత్యం, గోవింద్ రెడ్డి, కోల వెంకన్న, సైదిరెడ్డి ,దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## గుంతల మాయమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

-సిపిఎం డిమాండ్



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లేపల్లి అండర్ గ్రౌండ్ పాడైపోయి రోడ్డుపై మురికినీరు ప్రవహించడం కారణంగాపాడైపోయిన బీటీ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు గురువారం మల్లేపల్లి గ్రామంలో మురికి నీరుపారడంతో పాడైపోయిన బీటీ రోడ్డుపై సిపిఎం వలిగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ వెలువర్తి,మొగిలిపాక,కెర్చిపల్లి గ్రామాల ప్రజలు నిత్యం వలిగొండ మండల కేంద్రానికి వివిధ పనుల కోసం వచ్చిపోతు ఈ రోడ్డుపై మురికి నీరు పారుతుండటంతో గుంతలుపడి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే అనేకమంది ప్రయాణికులు ఈ గుంతల్లో పడి గాయాల పాలైనరని అన్నారు సంవత్సరం నుంచి ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా,వ్యవహరించారని వెంటనే పాడైపోయిన అండర్ గ్రౌండ్ నిర్మాణం చేపట్టి రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరు కారణంగా పాడై గుంతలుపడిన బీటీ రోడ్డుకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసునరసింహ,సిపిఎం పట్టణ నాయకులు వేములలక్ష్మయ్య,కొండూరు సత్తయ్య,ఎండి షాహిద్,గ్రామ ప్రజలు పల్లెర్ల,లక్ష్మయ్య,భిక్షపతి,నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగులను నివారనకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ





-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. డాక్టర్ బి.కళావతి భాయి.

**తరంగాలు న్యూస్ /మహబూబాబాద్** జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల యందు డి వార్మింగ్ మాత్రల పంపిణీ డాక్టర్ బి కళావతి భాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలోని చిన్నారులు నులిపురుగులను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగిందని, ఏడాది నుండి 19 ఏళ్ల వయసు లోపు పిల్లలందరికీ ఈ మాత్రలు ఇవ్వడం జరిగిందని, ఇది పిల్లలకు ఎదుగుదలకు దోహదం చేచేస్తాయని, జిల్లాలో దాదాపు 1,74,240 మంది పిల్లలకి ఇవ్వడం జరుగుతుందని ఈరోజు వేసుకొని పిల్లలకు 27 వ తేదీన వేసేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా పిల్లలందరికీ ఏడాదికి రెండు సార్లు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నామని, పిల్లల్లో ఉన్న నులిపురుగులను ఈ మాత్ర నివారిస్తుందని, ఏడాది నుంచి రెండేళ్ల వయస్సు గల పిల్లల కు 200 ఎంజి , సగం మాత్ర,నీటిలో కలిపి త్రాగించాలని , మూడేళ్ల నుండి 19 వయస్సు గల పిల్లలకు 400ఎంజి మొత్తం మాత్ర నమిలి మింగాలని కోరుతూ,వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, మెప్మా, అన్ని సంక్షేమ హాస్టల్స్, కళాశాలలో , అంగన్వాడి సెంటర్లలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో,సబ్ సెంటర్లలో వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ంఅదేవిధంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అంబరీష్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ, ఆల్బెండజోల్ మాత్ర వేసుకున్న కొందరు, పిల్లలకు వాంతులు, వికారం,కలిగితే వెంటనే జాగ్రత్తలు తీసుకొని వైద్యులకు సమాచారం అందించాలని,అనారోగ్యంతో ఉన్న పిల్లలకు, మాత్రలు వేయవద్దని,అలాగే బలవంతం చేయవద్దని, సూచించడం జరిగింది. ముఖ్యంగా నులి పురుగులు ఉన్న పిల్లల్లో ఎదుగుదల లోపం ఉంటుందని నులిపురుగులు ఏర్పడితే నీరసంగా ఉంటారని చదువులో ఏకాగ్రత కోల్పోతారని, రాత్రిపూట నిద్ర లేకుండా నులిపురుగులు ఇబ్బంది పెడతాయని, పిల్లల్లో కడుపునొప్పికి నులిపురుగులు దారితీస్తాయని, మలబద్ధకం ఏర్పడుతుందని పేర్కొనడం జరిగింది. కావున తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ వరలక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, కె.వి.రాజు,పురుషోత్తం హెల్త్ ఎడ్యుకేటర్స్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెచ్ ఈ ఓ రామకృష్ణ, ఎం.ఎల్. హెచ్. పి.దీపిక, స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు,ఆరోగ్య కార్యకర్త అరుణ,రాజేందర్, రేణుక పద్మ ఆశా కార్యకర్తలు, స్కూల్ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం** ంజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం చింతకాని మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ధరణి పెండింగు దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ స్లాట్ ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలు, అందుబాటులో ఉన్న మందులు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చింతకానిలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎంతమంది పిల్లలు ఉన్నది, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ప్రైవేటు పాఠశాలలో ఫీజులు నియంత్రించడంలో విద్యాశాఖ పూర్తి నిర్లక్ష్యం

-బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడలో ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దందా విచ్చలవిడిగా నడుస్తున్నప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలలపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవటాన్ని నిరసిస్తూ మిర్యాలగూడలో. బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కళ్ళకి గంతలు కట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడలో ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు మరియు పుస్తకాలు యూనిఫామ్స్ టై బెల్ట్ ల పేరిట వ్యాపారం కొనసాగిస్తున్నప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులకు కనిపించడం లేదా అన్ని ఆయన అన్నారు విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వారి దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది విద్యాశాఖ నిర్లక్ష్యానికి పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు విద్యని విచ్చలవిడిగా వ్యాపారంగా మార్చిన విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తానికి సిద్ధమై ఉన్నామని ఆయన హెచ్చరించారు ప్రతి ప్రైవేటు పాఠశాలలో ఇలాంటి నియమ నిబంధనలు ఉన్నాయో ఒక్కసారి విద్యాశాఖ అధికారులు గుర్తుచేసుకొని పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలలో పేద విద్యార్థులకు న్యాయమైన విద్యని అందించే విధంగా. చర్యలు తీసుకోకపోతే ప్రతి పాఠశాల ఎదుట మరియు విద్యాశాఖ కార్యాలయం ఎదుట బీసీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆర్లపొడి శ్రీనివాస్, చిలకల మురళి యాదవ్, సిద్ధం రాజు, నరేష్, గంగాధర్, జానీ, ఉపేందర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలి

**-అభ్యర్థులకు న్యాయం చేయాలి సిపిఎం డిమాండ్**

**తరంగాలు ప్రతినిధి భువనగిరి నియోజకవర్గం**

దేశ వ్యాప్తంగా వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో పెద్ద ఎత్తున అక్రమాలు,అవకతవకలు,జరిగాయనివెంటనే దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని అభ్యర్థులకి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి-నల్గొండ మెయిన్ రోడ్డుపై నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రాల లీకేజీపై నీట్ అభ్యర్థులు గగ్గోలు పెడుతున్న కేంద్రంలో మోడీ నేతృత్వంలోని అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ సంకీర్ణ ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటానికే నిర్ణయించుకుందన్నారు ఏమాత్రం స్పందించకుండా వ్యవహరిస్తోందని కొన్ని రోజులుగా నీట్ స్కాంపై అభ్యర్థులు గగ్గోలు పెట్టడంతో పాటున్యాయస్థానాలను ఆశ్రయించినా ప్రభుత్వంపట్టించుకోవడం లేదన్నారు చివరికి సుప్రీం కోర్టు కేంద్రానికి, నీట్‌ను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)లకు నోటీసులు జారీ చేశాక ఎట్టకేలకు విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించి రెండు చోట్ల అక్రమాలు జరిగినట్లు గుర్తించామని అంగీకరించారు కానీ ఈ కుంభకోణంపై విచారణ జరిపిస్తామనికాని, అభ్యర్థులకు ఏవిధమైన న్యాయం చేస్తామనికాని తెలపలేదన్నారు, నీట్‌లో అవకతవకలే జరగలేదని కేంద్రం చెబుతూవచ్చిందన్నారు బిజెపి ఏలుబడిలోని



గుజరాత్‌లో అవకతకలు జరిగాయని పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడంతో ఒక్కసారిగా అక్రమాల పుట్టపగిలినట్లయిందనిదేశ వ్యాప్తంగా అనేకమంది ఈ కుంభకోణంలో ఉన్నారని కేవలం 13 మందిని అరెస్ట్ చేసి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారన్నారు బిజెపి,దాని మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల కేంద్రంగా నీట్ స్కాం విస్తరించినట్లు అర్థమవుతోందన్నారు.కోర్టుల్లోవిచారణసందర్భంగావెల్ల డవుతున్న'నీట్' అక్రమాలు అందరినీ నివ్వెరపరుస్తున్నాయన్నారు.67 మంది అభ్యర్థులకు 720 మార్కులొచ్చాయి. వారిలో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన అరుగురు ఉన్నారని దిన్ని బట్టి చూస్తేనే అర్థమవుతుందన్నారు ఓఎంఆర్ షీట్లలో ఒక విధంగా స్కోరింగ్ కార్డుల్లో మరొక విధంగా మార్కులొచ్చాయని అనూహ్యమైన రీతిలో కటాఫ్ మార్కులు, సగటు మార్కులు పెరిగాయని ఈ అక్రమాలు మచ్చుకు మాత్రమే.నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరిపిస్తే మరెన్నో అక్రమాలువెలుగుచూడొచ్చన్నారు.వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా ఒకే ఎంట్రన్స్ టెస్ట్ ఉండాలంటూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ యాక్ట్‌ను 2019లో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిందని, నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)ను ప్రవేశపెట్టిందని భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశంలో నీట్ సరైనది కాదని పలు రాష్ట్రాలు ఆనాడే అభ్యంతరం పెట్టాయని సామాజిక న్యాయానికి, అభ్యర్థులకు, పేదలకు, గ్రామీణ విద్యార్థులకు నష్టమన్న ఆందోళనలు బలంగావ్యక్తమయ్యాయని ప్రైవేటు కోచింగ్ సెంటర్ల దోపిడీకి అవకాశంఇవ్వడమేనన్నవిమర్శలూ, వచ్చినప్పటికి కేంద్ర బిజెపి సర్కారు పెడచెవినపెట్టి తాను అనుకున్నది చేసిందని నేడు ఆచరణలో ఆ ఆందోళనలన్నీ నిజమయ్యాయన్నారు నీట్ పరీక్షను 24 లక్షల మంది రాశారని వారి భవిత అగమ్యగోచరం కావడం బాధాకరమని సుప్రీం,లేదా హైకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపిస్తేనే కుంభకోణం, దానితో సంబంధం ఉన్న వారి గుట్టు రట్టవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,మెరుగు వెంకటేశం,వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు పలుసం స్వామి,వేముల లక్ష్మయ్య,నల్లగంటి శంకరయ్య,గోపగాని కుమార్,నరసింహ,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి కృషి చేయాలి

**-జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్**

**తరంగాలు న్యూస్ /మహబూబాబాద్**

షెడ్యూల్డ్ తెగల సాంఘిక - ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన అధికారులతో కలిసి నిర్వహించిన సమావేశంలో జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్డ్ తెగల హక్కుల పరిరక్షణకై అధికారులు కృషి చేయాలని, షెడ్యూల్డ్ తెగల సాంఘిక - ఆర్థిక అభివృద్ధికి వివిధ ప్రణాళికల రూపకల్పనకు కృషి చేయాలని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రూపొందించిన ప్రణాళికలను



షెడ్యుల్డ్ కులాల వారికి అందేవిధంగా చూడాలని అన్నారు. ఈ కమిషన్‌కు ఏదైనా కేసును విచారించే విషయంలో సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయని, ఏ చిన్న సమస్యను అయినా నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. అధికారులు తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యపై స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాటశాలలు, కళాశాలలో చదువుకునే విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. వారు ఉన్నతంగా చదివి మంచి స్థాయిలో ఉండే విధంగా వారికి కల్పిస్తున్న సంక్షేమ ఫలాలు సమయానికి అందేలా అధికారులు చూడాలని అన్నారు. అందుకు కమిషన్ తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎక్కడ కూడా హక్కుల ఉల్లంఘన జరుగకుండా చూడాలని పోలీసు వారికి సూచించారు. అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన జిల్లాలోని పలు మండలాల భాదితుల వివరాలు అడిగి తెలుసుకొని వినతులను స్వీకరించి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఒ లో అలివేలు, నరసింహారావు ట్రైబల్ వెల్ఫేర్ డి.డి. ఎర్రయ్య, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కళావతి బాయి ఆర్.సి.ఓ రాజ్యలక్ష్మి, డిప్యుటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ అంబరీష్, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**-విద్యార్థులకు యూనిఫామ్స్ ,పుస్తకాలు, పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**తరంగాలు ప్రతినిధి/హనుమకొండ**

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు.గురువారం భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హాసన్ పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం ఎమ్మెల్యే కు శాలువా కప్పినంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. రెసిడెన్షియల్



పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఉన్నత స్థాయికి వెళుతున్నారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా మంచి విద్యను బోధించడం జరుగుతుందన్నారు. ఉచితంగా అందిస్తున్న విద్యను అభ్యసించి పై స్థాయికి వెళ్ళాలని కోరారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమాదేవి , ఉపాధ్యాయులు, ఏఏపీ చైర్మన్ రజిత, స్థానిక డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, ప్రజా ప్రతినిధులు డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్,మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ జొరిక పూలమ్మ, ఆనంద్, గొర్రె కిరణ్,గుడి చైర్మన్ వెంకట స్వామి, డివిజన్, హసన్పర్తి మండల, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్





**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం ఎర్రుపాలెం మండలం**

ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్పష్టం చేశారు. గురువారం ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ రికార్డులు తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ..చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా నేరాలు ఎక్కువ నమోదవుతున్నాయో వాటి నియంత్రణకై దృష్టి పెట్టాలన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు.అదేవిధంగా విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచాలన్నారు.

## టిజేయు జిల్లా అధ్యక్షుడు జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**


యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ జన్మదిన వేడుకలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ జూన్ 22న జిపఉపాలో

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

2024-25 విద్యా సంవత్సరానికి హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ లో అడ్మిషన్లు పొందుటకు ఆత్మకూరు(ఎం)మండల స్థాయి సెలక్షన్స్ జూన్ 22 శనివారం రోజున ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతాయి. 4వ తరగతి బాల,బాలికలకు సెలక్షన్లు నిర్వహించబడును. 9 అంశాలలో స్పోర్ట్స్ టెస్టులు నిర్వహించబడును. సెలక్షన్స్ కు హాజరయ్యే విద్యార్థులు తేదీ: 01-09-2015 నుండి తేదీ: 31-08-2016 మధ్య జన్మించిన వారై ఉండాలి.పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్ , ఆధార్ కార్డ్ , మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డు,కులం సర్టిఫికెట్ తో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుని ఆత్మకూరు(ఎం) మండల ఇంచార్జ్ ఇందిరా ప్రియదర్శిని పిఈటీ ని సంప్రదించగలరని ఎంఈఓ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 9948414871నెంబర్ ను సంప్రదించగలరని మండల విద్యాధికారి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## టిజి పీసేట్ ప్రవేశ పరీక్షలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన సంధ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన చిట్టిమల్ల సంధ్య టిజి పీసేట్ ప్రవేశ పరీక్షలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. సంధ్య ఫస్ట్ ర్యాంక్ సాధించడంపై గ్రామస్తులు మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల సమస్యలపైన
# నిరంతరం పోరాడేది టీజేయూ

-ప్రభుత్వాలు మారిన జర్నలిస్టులకు ఒరిగేది ఏమీ లేదు.
-వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు అందజేయాలి.
-త్వరలోనే టీ జే యూ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు
-రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాదరావు




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్వి హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా టిజేయూ జర్నలిస్టుల జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు,ఐ ఎఫ్ డబ్ల్యు జాతీయ కార్యవర్గ సభ్యుడు పెద్దాపురం నరసింహ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు మాట్లాడుతూ నాడు తెలంగాణ సాధన కోసం జర్నలిస్టులు పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో గత పది సంవత్సరాలు జర్నలిస్టులకు న్యాయం జరగలేదని జర్నలిస్టులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు కూడా మనుగడ సాధించవని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన పాత ప్రభుత్వ విధానాలే కొత్త ప్రభుత్వము అమలు చేస్తుందనిఆరోపించారుజర్నలిస్టులకు హెల్త్ కార్డు పేరిట జారీ చేసిన కార్డులు ఏ ఒక్క జర్నలిస్టు కూడా ఉపయోగం లేకుండా పోయాయని అన్నారు. ప్రభుత్వాలు వేరైనా జర్నలిస్టులను మోసం చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నాయని జర్నలిస్టుల హక్కులను యాచించే కంటే పోరాడిసాధించుకోవాలని జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. జర్నలిస్టుల అందరికీ ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్, కార్డులు, ఇతరరాష్ట్రాల్లోజర్నలిస్టులకు అమలు చేస్తున్న పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల ప్రభుత్వంలో జర్నలిస్టులపై నూతనపాల్సిని పాలసీని అమలు చేస్తామని చెప్తున్నారని ఇలాంటి పాలసీల వల్ల జర్నలిస్టులకు లాభం కంటే నష్టమే చేకూర్తుందని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలపై కమిటీ గాని సమావేశం గాని నిర్వహించలేదని ఆరోపించారు. జర్నలిస్టులకు మోసం చేసిన కేసీఆర్ గద్దె దించారని,సియం రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు మోసం చేస్తే ఇదే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగానే ఉంటూ మీ ప్రాంతంలోని ప్రజా సమస్యలపై ఫోకస్ పెట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిజమైన జర్నలిజాన్ని ప్రజలకు అందించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై టీజేయూ నిరంతరం అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నది తెలిపారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్,షానూర్ బాబా జన్మదిన సందర్భంగా శాలువా కప్పి కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు రమణ,హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్,సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అశోక్,మెదక్ జిల్లా అధ్యక్షుడు రమణ, గౌరవ అధ్యక్షుడు మత్స్య స్, ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకళ,సహాయ కార్యదర్శి రవీందర్ రెడ్డి, కోశాధికారి నిలం నరేందర్,ఆర్గనైసింగ్ సెక్రటరీ లింగా నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేశ్,ప్రచార కార్యదర్శి సిరిల్,జిల్లా ఉపాధ్యక్షుడు యండి యూసఫ్,మధు, వంగరి శివ,కుమార్, నవీన్ జిల్లా కార్యవర్గ సభ్యులు,వివిధ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# టిజేయు జిల్లా సమావేశం విజయవంతం

-ధన్యవాదాలు తెలిపిన మండల గౌరవ అధ్యక్షులు, జిల్లా సహాయ కార్యదర్శి నోముల రవిందర్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్వీ హెూటల్ లో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొని విజయవంతం చేసిన జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపిన ఆత్మకూరు(ఎం)మండల గౌరవ అధ్యక్షులు మరియు జిల్లా సహాయ కార్యదర్శి నోముల రవిందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావ్, ఐఎఫ్ డబ్ల్యు జె జాతీయ ఉపాధ్యక్షులు పి నర్సింహా, రాష్ట్ర టిజేయు కార్యదర్శి బింగి స్వామిలతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ జిల్లా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.




తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసిన అంబేద్కర్ యూవజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దమళ్ళ సత్యం, గొట్టే ముక్కల శ్రీనివాస్, హబీబ్ కలసి ఈ సందర్భంగా వారు మీడియా అకాడమీ చైర్మన్ తో నీరుపేద జర్నలిస్ట్ లకు ప్రతి ఒక్కరికి హెల్తకార్డ్ ఇవ్వాలని వారు కోరినారు.

## భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
భారత ప్రధాని నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి అయినాక తొలి సంతకం రైతుల కోసం కిసాన్ సన్మానిది 2000 రూపాయలు 18వ విడత విడుదల చేయడం జరిగింది. మరియు రైతన్న కష్టాలు చూసి మద్దతు ధరిస్తే రైతులు బాగుపడతారని 18 రకాల పంటలకు మద్దతు ధర పెంచడం జరిగింది. కావున భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు(ఎం) మండల శాఖ మరియు కిసాన్ మోర్చా ఆత్మకూరు(ఎం) మండల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలందరూ కూడా మోడీకి జేజేలు పలుకుతున్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అబ్బోజు ఆంజనేయులు కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ యూవమోర్చ మండల అధ్యక్షులు పైల ప్రశాంత్ భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య బిజెపి నాయకులు పరకాల రాంబాబు గడ్డం స్వామి బోడ స్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు.ం

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురువారం రోజు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం ట్రాన్స్ఫార్మర్ ఓపెనింగ్, పల్లేర్ల గ్రామంలో వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవం,కొరటికల్ గ్రామంలోశ్రీ శంబులింగేశ్వర దేవస్థానం పునర్నిర్మాణం కోసం (శివాలయం) శంఖుస్థాపన, పోతిరెడ్డి పల్లి గ్రామంలో వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో మండల ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న చౌటుప్పల్ పోలీసులు

-గుండె నొప్పితో బాధపడుతున్న వ్యక్తిని సకాలంలో ఆసుపత్రికి.

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
లారీలో ప్రయాణం చేస్తూ గుండె నొప్పితో బాధపడుతున్న వ్యక్తికి చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ రాచకొండ కమిషనరేట్ పోలీస్ సిబ్బంది సకాలంలో వైద్య సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్న సంఘటన చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి కొవ్వూరు కు చెందిన అర్జున్ కుమార్ అతని తండ్రి చెల్లి వెంకటరమణ గురువారం చౌటుప్పల్ టౌన్ తంగడపల్లి ఎక్స్ రోడ్ లో సుమారుగా ఉదయం 2:30 గంటల ప్రాంతంలో ఆంధ్ర నుండి లారీ నెంబర్ ఏపీ 39టీ5468 లో వస్తున్న అర్జున్ కుమార్ అనే వ్యక్తి అటుగా పెట్రోలింగ్ చేస్తున్న చౌటుప్పల్ పిఎస్ బ్లూ కోర్టు సిబ్బంది పి నాగరాజు పీసీ



1062, హెచ్ 586 వెంకటేష్ లను చూసి లారీ ఆపి వారిని కలిసి ఇక్కడ ఏమైనా ఆసుపత్రి ఉందా అని అడుగగా బ్లూకోర్టు పోలీసు వారు ఏం జరిగిందనే విషయం తెలుసుకోగా వాళ్ళ నాన్న చెల్లి వెంకటరమణకు ఛాతిలో బాగా నొప్పి వచ్చి చిట్యాల నుండి బాగా ఇబ్బంది పడుతున్నాడనే విషయాన్ని తెలియజేసినాడు. వెంటనే బ్లూ కోర్టు సిబ్బంది అప్రమత్తమై వాళ్ల తండ్రి అయినా చెల్లి వెంకటరమణను వారి యొక్క వాహనంపై చౌటుప్పల్ అర్బన్ హెల్త్ సెంటర్ కి తీసుకెళ్లారు. అక్కడ డ్యూటీలో ఉన్న డాక్టర్ పరిశీలించి అతనికి హార్ట్ ఎటాక్ అని లక్షణాలు ఎక్కువగా ఉన్నాయనీ ప్రాథమిక చికిత్స చేసి ఇంకా మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్ కి తీసుకెళ్లాలని సూచించారు. వెంటనే పోలీస్ సిబ్బంది, హాస్పిటల్స్ సిబ్బంది సహకారంతో అంబులెన్స్ని పిలిపించుకొని చెల్లి వెంకటరమణను హైదరాబాద్ కు మెరుగైన చికిత్స నిమిత్తంపంపించడమైనది. ఈ విషయంలో సహాయ సహకారాలు అందించినపోలీసువారికి వెంకటరమణ కుమారుడైన అర్జున్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేసి తెలంగాణ రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ చాలా చక్కగా అమలవుతుందని తెలిపినాడు. ఈ సందర్భంగా సహాయం అందించిన పోలీసు సిబ్బంది మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ గురించి తమ సీఐ అశోక్ రెడ్డి ప్రతిరోజు తమకు రోల్ కాల్ లో చెప్తారని తెలియజేసినారు. సిఐ అశోక్ రెడ్డి పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# గంజాయి నియంత్రణ చర్యలు
# రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలి


-డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్



5**తరంగాలు,ఆలేరు ఆర్సీ :**
తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి మొదటి పత్రిక మిత్రుల సమావేశంలో గంజాయి నియంత్రణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని గంజాయి రహిత రాష్ట్రాన్ని చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు నియంత్రణ చర్యలు ప్రారంభించడంలో విఫలమయ్యారని వెంటనే గంజాయి నియంత్రణ చర్యలు చేపట్టాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం హనుమాపురం గ్రామంలో యువజన సర్వే సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలో ఉందని జిల్లాలో యదేచ్ఛగా గంజాయి సరఫరా జరుగుతుందని దీని ద్వారా గ్రామాలలో యువత ముఖ్యంగా చదువుకున్న యువత చెడుదారులు పట్టి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వారు అన్నారు. పాలక ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం వల్ల గ్రామాల్లోనే ఉంటూ చెడు అలవాట్లకు బానిసలై గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మొదటి ప్రెస్ మీట్ లోనే తెలంగాణ రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చుతామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో కనీసం చర్యలు ప్రారంభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎస్వోటీ అధికారులు, పోలీస్ యంత్రాంగం గంజాయి మీద ప్రత్యేక దృష్టి పెట్టి నియంత్రణ చర్యలు వెంటనే ప్రారంభించాలని వారన్నారు. వీరితోపాటు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, నాయకులు ప్రశాంత్, బుచ్చిరెడ్డి, ప్రవీణ్, వంశీ, విష్ణు, శంకర్, ప్రభాకర్, కుమార్, పరశురాం, జీవన్, తదితరులు పాల్గొన్నారు.


# ఏకశిల వెబ్ న్యూస్ పోర్టల్ ను ప్రారంభించిన

**-ఎంపీ కడియం కావ్య...**



**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**

ఏకశిల వెబ్ న్యూస్ పోర్టల్ ను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి , తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ లతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య ప్రారంబించారు. ఈ కార్యక్రమం లో ఏకాశిల మీడియ వ్యవస్థాపక అధ్యక్షులు అడిక సదానందం, కో-ఫౌండర్ సీఈఓ తాళ్లపల్లి తిరుపతి గౌడ్, ఈసీ మెంబర్ ఆరుట్ల భాస్కర చార్యులు, సబ్-ఎడిటర్ పోత్కనూరి ప్రశాంత్, జర్నలిస్ట్ లు గోలి గోపాల్, మేకల మహేష్, జక్కి సందీప్, గాదెం రవి, చినుముల ప్రమోద్, అంబీరు భాస్కర్, యాకుబ్ , తదితరులు పాల్గొన్నారు.



**తరంగాలు ప్రతినిధి/హైదారాబాద్**

మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తరంగాలు భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో దామల్ల సత్యనారాయణ..

# విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసిన ఆరోగ్య శాఖ సిబ్బంది





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని సరస్వతీ విద్యాలయం పాఠశాలలో మరియు తిమ్మాపూరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం రోజు డి వార్మింగ్ డే సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు వెయ్యడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏఎన్ఏం పరకాల మమత,ఆశ కార్యకర్తలు భాగ్యమ్మ, సరిత,రాచమల్ల రజిత, సరస్వతీ విద్యాలయం పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ తొర్ర విష్ణు, ప్రిన్సిపల్ పంజాల నర్సయ్య గౌడ్, వైస్ ప్రిన్సిపల్ ఐలయ్య, సుధాకర్,విష్ణు, యాసిన్ ,లలిత, సంతోష మహేశ్వరి, మాధవి, సంధ్య, మౌనిక, ఆదర్శ,శైలజ , కృష్ణ వేణి, గంగా, మాధవి, లక్ష్మి,మరియు తిమ్మాపూరం అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి,నస్రీన్ పాల్గొన్నారు.

# బోర్ పనులు ప్రారంభించిన ఎంపీపీ



**తరంగాలు /సంగెం**

గురువారం కృష్ణ నగర్ , షాపురం గ్రామలలోబోర్ మరియు పైప్ లైన్ పనులను ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి,చొల్లేటి మాధవరెడ్డి తో కలిసిప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎంపీపీ కళావతి నరహరి మాట్లాడుతూ షాపురం గ్రామంలో మంచినీటిపనుల కొరకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎస్ డి ఎఫ్ నిధులు 4 లక్షలు మంజూరీ చేయించినారు. అట్టి నిధులతో గ్రామంలో బోర్ వేసి పైప్ లైన్ పనులనుచేయించడం జరుగుతుంది అని అన్నారు. మరియు కృష్ణ నగర్ గ్రామంలో 1లక్ష మండల పరిషత్ నిధులతో బోర్ పనులకు నిధులను మంజూరీ చేయించినారు అని అన్నారు. ఎమ్మెల్యే సంగెం మండలంలోని అన్ని గ్రామాలలో మంచినీటి కొరత లేకుండా ప్రత్తేక చర్యలు తీసుకుంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మ పావని యుగేందర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,జనగాం రమేష్ కాంగ్రెస్ అధికార ప్రతినిది, మండల కాంగ్రెస్ నాయకులు మడత కేశవులు,ఇండ్ల రవి,విలాసాగరం వెంకటేశ్వర్లు, బండి రాధిక,షాపురం కాంగ్రెస్ అధ్యక్షులు దోనికల శ్రీను , సమ్మారావు, ఆంజనేయులు శ్రీహరి, రాజు ఎక్స్ సర్పంచ్, కృష్ణ నగర్ దుడ్డు రాజు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, గోపతి రవి,గోపతి కట్టయ్య,మేకల చంద్ర మౌళి, మేకల ఓదెలు,ఇమ్మడి రవి, గోపతి రమేష్ సారయ్య మేకల బుచ్చయ్య, మేకల కట్టయ్యగోపతి స్వామి,, దుడ్డు ఎల్లయ్యపోల్గొన్నారు,

# పంట వేసిన ప్రతి రైతుకు పంట రుణం ఇవ్వాలి

**-ఎస్ ఎల్ బి సి ఆదేశాలను అమలు చేయాలి....**
**-జూన్ 24న మండల కేంద్రాల్లో ఆందోళనలు.....**
**-ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్....**

**తరంగాలు /సంగెం**

పంట పండించే ప్రతి రైతుకు ఎస్ఎల్బీసీ ఆదేశాల ప్రకారంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ కు అనుగుణంగా పంట రుణాలు ఇవ్వాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. గురువారం అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన స్థానిక సంగెం మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడు నెలలు గడిచిన రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం సరైంది కాదన్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతాంగం విత్తనాలు



ఎరువుల కోసం షాపుల వద్ద బారులు తీరుతున్న పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. మరోవైపు పెట్టుబడి కోసం రైతులు వడ్డీ వ్యాపారాలను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొన్నది అన్నారు. స్టేట్ లెవెల్స్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్బీసీ) ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేస్తూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకులు పంట రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుని రైతుల ఆదుకోవాలని కోరారు. కుంటి సాకులతో రెండు లక్షల రుణమాఫీని వాయిదా వేయకుండా తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ క్రమంలో రైతులకు సరిపడా విత్తనాలు ఎరువులు పంట రుణాలు అందించాలని జూన్ 24న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టి జూన్ 25న కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించినట్లు రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబూరావు జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్ జిల్లా సహాయ కార్యదర్శి గోనె రామచందర్ జిల్లా నాయకులు సోమిడి రవి జక్క అశోక్ సదానందం బాబు ఐలోని సురేందర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ మీట్

**-ప్రెస్ మీట్ లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘమయి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణం-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం-సతుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం ప్రెస్ మీట్ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం లో రైతులు మరియు ప్రజల సౌకర్యార్థం రెండు చోట్ల ఎగ్జిట్ ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతానికి చెందిన పలువురు చాలా సందర్భాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి విన్నవించటం జరిగింది ప్రజల కోరిక మేరకు భారత జాతీయ రహదారుల నిర్వహణ సంస్థతో మంత్రి తుమ్మల పలుమార్లు ఈ విషయంపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. తుమ్మల విన్నపాలు పరిగణనలో తీసుకున్న అధికారులు కల్లూరు మండలంలో లింగాల వద్ద విజయవాడ టి ఒ సత్తుపల్లి రహదారి మధ్యలో వేంసూర్ వద్ద ఎగ్జిట్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారు. ఎగ్జిట్ కు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డికి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి,ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి

**-సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి**
**-పేపర్ లీకేజ్ పై మోడీ బాధ్యత వహించి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి**
**-నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

నీట్ పరీక్ష లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం సరిత క్లినిక్ సెంటర్లో సిపియం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నీట్ పరీక్షలు లీకేజ్ వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముందుగా సిపియం జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్ నుండి నిరసన ప్రదర్శన నిర్వహించటం జరిగింది. ఆనంతరం సిపియం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితుల పైన కఠినమైనటి చర్యలు తీసుకోవాలని అన్నారు. నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని



అన్నారు. దేశ భవిష్యత్తుతో మోడీ చలగాటమాలడం సరికాదన్నారు. దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే విద్యార్థుల పరీక్షలలో పద్ధతులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. బిజెపి అధికారంలో ఉన్నటువంటి రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతున్నాయని ఈ సందర్భంగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పరీక్ష కన్నా ముందే పేపర్ల లీకేజ్ అవుతుంటే ఆట బొమ్మలాడుతున్నట్లుగా వ్యవహరించే తీరు సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా హెచ్చరించారు. దేశంలో మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసి మాయల పకీరు మాటలు చెప్పుతూ పూట గడపాలని చూస్తా ఉండడం సరికాదన్నారు. ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దుచేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, కొండబోయిన నాగేశ్వరరావు, తాళ్ళపల్లి కృష్ణ, పిన్నింటి రమ్య, ఎస్.కె.బషీర్, ఆర్.ప్రకాష్, జిల్లా నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు, బండారు యాకయ్య, పి.నాగసులోచన, అమరావతి, వత్సవాయి జానకిరాములు, తుడుం ప్రవీణ్, చింతల రమేష్, పడిగల నాగేశ్వరరావు, గద్దల రత్తమ్మ, దాసరి నాగేశ్వరరావు, ఎస్.కె.సైదులు, రావులపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచాలి

## –జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచాలని, మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టర్ చింతకాని ప్రాధమిక ఆరోగ్య కేంద్ర ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న సేవలు, మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎంతమంది ఉన్నది పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి ఎక్కువగా ఏ ఏ వ్యాధుల వారు వస్తున్నది, ల్యాబరేటరీ లో ఏ ఏ తరహా పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. పరీక్షల్లో డయాబెటిస్ నిర్ధారణ అయిన రోగులకు ఏ విధంగా ఫాలో అప్ చేస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఆరోగ్య కేంద్ర పరిధిలో 13 ప్రసవాలు కాగా, ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో 4 సాధారణ ప్రసవాలు జరిగినట్లు, 9 ప్రసవాలకు జిల్లా ఆసుపత్రికి పంపగా, ఆపరేషన్ ద్వారా డెలివరీలు జరిగాయని వైద్యాధికారి తెలిపారు. గర్భిణిగా నిర్ధారణ అయినప్పటి నుండి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పౌష్టికాహారం,



యోగా, వ్యాయామాల గురించి అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని, అప్పుడు అన్ని సాధారణ ప్రసవాలు జరుగుతాయని, ఈ దిశగా వైద్యాధికారి, సిబ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కమ్యూనిటీ ఆరోగ్య అధికారి తమ విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. ప్రజల్లో శుచి, శుభ్రత, పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలని, పంచాయతీ కార్యదర్శులతో కలిసి పారిశుధ్య చర్యలు చేపట్టాలని, వీరు తమ విధులు సక్రమంగా చేపడితే, ప్రజలు ఆసుపత్రులకు వెళ్లే అవసరం రాదని అన్నారు. ప్రస్తుతం పిల్లలు, యువతలోను అనీమియా, ఎముకల బలహీనతలు వస్తున్నాయని, ఈ దిశగా రాకుండా నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు. ఎంతమందికి బి.పి., షుగర్ లకు మందులు ఇస్తున్నది అడిగి, బి.పి., షుగర్ లకు మంచి మందులు పూర్తి ఉచితంగా అందజేస్తామని ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కుక్క, పాము కాటుకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారి డా. అల్తాఫ్, చింతకాని మండల నాయబ్ తహశీల్దార్ వీరభద్రనాయక్, ఎంపిఓ రవీంద్ర ప్రసాద్, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించిన ఎస్ఐ, తిరుపతిరావు.



**తరంగాలు ప్రతినిధి/వెంకటాపురం :–**

మండల పరిధిలోని తిప్పాపురం గ్రామపంచాయతీ లో ని కలిపాక గ్రామంలో ముందస్తు చర్యల్లో భాగంగా, అపరిచిత, అనుమానిత వ్యక్తులు ఎవరైనా గ్రామ పరిసర ప్రాంతాలలో సంచరించినట్లయితే వెంటనే పోలీస్ శాఖ వారికి సమాచారం ఇవ్వవలసిందిగా గ్రామస్తులకు వివరించడం జరిగింది. అలాగే సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతాము అన్నారు.

అలాగే కలిపాక గ్రామం మారుమూల ప్రాంతం కావడంతో చుట్టూ వాగులు వంకలు ఉండడంతో. రాబోయే వర్షాలకు వాగులు ఉదృతం ఎక్కువ ఉండే అవకాశం ఉన్నందున గ్రామస్తులు ఎవరు ఉదృతంగా ప్రవహించే వాగులోకి చేపలు పట్టడానికి గాని, వాగులో ఈతలకు వెళ్ళకూడదని గ్రామస్తులకు తగుసూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్,సివిల్ పోలీసులు, కలిపాక గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ లో నూతన కలెక్టర్ దివాకర టిఎస్ పర్యటన....





**తరంగాలు ప్రతినిధి/వెంకటాపురం :–**

గురువారం రోజు వెంకటాపురం (నూగురు) మండల కేంద్రంలోని పాలెం వాగు ప్రాజెక్ట్ కంకల వాగు , ఉప్పెడు వీరాపురం గ్రామ సమీపంలోని బండ్ల వాగు ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. అనంతరం జరుగుతున్న మిషన్ భగీరథ మొబైల్ సర్వే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్, ఎంపిడిఓ,ఎంపివో, స్పెషల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధుతుడికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గఢ్**

మండలంలోని తమ్మడపల్లి (ఐ ) గ్రామానికి చెందిన నాగపూరి సాంబకుమార్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలియగానే తక్షణమే స్పందించిన శాసనసభ్యులు కడియం శ్రీహరి అత్యవసర చికిత్స నిమిత్తం 2లక్ష 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించి గురువారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గత ఏడాది సాంబకుమార్ అత్యవసర చికిత్స నిమిత్తం 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి లెటర్ ను మంజూరు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిత సుధాకర్ బాబు, ఇతర నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్స్ బాధితులకు అప్పగించిన ఎస్సై



**తరంగాలు న్యూస్ /మరిపెడ**

మరిపెడ మండల కేంద్రానికి చెందిన నిజాముద్దీన్ భాషి పొంగు వంశీలు తన ఫోన్ పోగొట్టుకోవడం జరిగిందని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకున్నారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో https://www.ceir.gov.in వెబ్సైట్ ఉపయోగించి టెస్ట్ చేసి వారికి మొబైల్ ఫోన్లు మరిపెడ 2వ ఎస్సై సంతోష్ అందజేశారు. కానిస్టేబుల్ లింగయ్యను ఎస్సై అభినందించారు. ఎవరైనా దొంగిలించిన తమ మొబైల్ ఐఎంఐ నెంబర్ తో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు.

# మంత్రి తుమ్మలతో జాతీయ రహదారుల సంస్థ అధికారుల సమీక్ష

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం – దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి ఎన్ హెచ్ రోడ్డు పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించినారు. కల్లూరు నుండి మధిర రోడ్డు,సత్తుపల్లి నుండి వేంసూర్ రోడ్డు, దగ్గర ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లు కొరకు వ్యవసాయ శాఖ మంత్రి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, ప్రాజెక్ట్ డైరెక్టర్ ని కోరగా అట్టి ప్రతిపాదనలకు అనుమతి ఇవ్వడం జరిగినది. పనుల పురోగతికి సంబంధించి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ అధికారులను అభినందించినారు. ఖమ్మం పట్టణం లోకి ప్రవేశం కొరకు ఎంట్రీ పాయింట్లు, సర్వీస్ రోడ్లు కొరకు మూడు ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించవలిసిందిగా మంత్రి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, ప్రాజెక్ట్ డైరెక్టర్ ని కోరారు.

ధంసలాపురం బోనకల్ రోడ్డు దగ్గర ఎగ్జిట్, ఎంట్రీ పాయింట్లు సర్వీస్ రోడ్లు గురించి అధికారులను వివరాలు కోరగా సైట్ పరిస్థితుల ప్రకారం సర్వే చేసి నివేదిక అందజేస్తామని దాని ప్రత్యమ్నాయం వివరించడం జరిగినది.ఖమ్మం నుండి విజయవాడ ఎన్ హెచ్ –163జి (నాగపూర్ – అమరావతి కారిడార్) రహదారి, ఖమ్మం నుండి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ రహదారి ఎన్ హెచ్–365బిజి కలిసే జంక్షన్ కొదుమూరు గ్రామం వద్ద నుండి వందనం గ్రామం వైపు మార్గాలను పరిశీలించి సర్వీస్ రోడ్లుతో కనెక్టివిటీ ఇవ్వవలసినదిగా మంత్రి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, ప్రాజెక్ట్ డైరెక్టర్ ని కోరారు. సైట్ పరిస్థితుల ప్రకారం నివేదిక అందజేస్తామని మంత్రి కి చెప్పడం జరిగినది. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఇచ్చిన హామీ నెరవేరింది. ఖమ్మం నుండి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే (ఎన్.హెచ్ బి.జి.) లో ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేయాలంటూ స్థానిక ప్రజల కోరిక మేరకు తుమ్మల చేసిన ప్రయత్నాలు ఫలించాయి. చివరకు ప్రతిపాదించిన ప్రాంతాల్లో ఎగ్జిట్ మంజూరు చేయటంతో పాటు నిదులకుక్ కూడా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తుమ్మల నాగేశ్వర రావు బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో రోడ్లు భవనాల శాఖా మంత్రిగా పనిచేసే సమయంలో ఖమ్మం జిల్లాకు జాతీయ పలు జాతీయ రహదారులు మంజూరు చేయించారు. వీటిలో ఖమ్మం–సూర్యాపేట రహద్దరి పూర్తిగా వినియోగంలోకి రాగా, ఖమ్మం–దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయి. ఖమ్మం – దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణ వేగవంతంగా చేసేందుకు, భూ పరిహారం సమయంలో కూడా సత్తుపల్లి నియోజకవర్గ రైతులు సంబందించి భూమి పరిహారంలో కూడా ఆశించిన మేరకు ఇప్పించేందుకు, అప్పటి మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్పోర్ట్ అండ్ హైవే కార్యదర్శి ఏ.గిరిధర్ తో పిల్లలు సందర్భాలలో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు. ఖమ్మం – దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ మొదటి అలైన్మెంట్ ఆంధ్రప్రదేశ్ లోని చింతలపూడి



సమీపంలో రేచర్ల వద్ద ఒక ఎంట్రీ, ఎగ్జిట్ ఇచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని పెనుబల్లి మండలం చింతగూడెం (ముత్తగూడెం) వద్ద మాత్రమే ఎగ్జిట్, ఎంట్రీ ప్రతిపాదించారు. దీనితో సత్తుపల్లి–వేంసూరు సమీపంలో , కల్లూరు–మధిర రోడ్డులో లింగాల సమీపంలో ఎంట్రీ ఎగ్జిట్లు ఏర్పాట్లు చేయాలని స్థానిక ప్రజలు కోరుతూ వచ్చారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల ప్రజలు తుమ్మల ను ని కలిసి విన్నవించారు. దీనితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తో జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ అధికారులతో ఖమ్మం – దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి ఎన్ హెచ్–365బి జి రోడ్డు పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించినారు.కల్లూరు నుండి మధిర రోడ్డు మరియు సత్తుపల్లి నుండి వేంసూర్ రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లు కొరకు వ్యవసాయ శాఖ మంత్రి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, ప్రాజెక్ట్ డైరెక్టర్ ని కోరగా వారు అట్టి ప్రతిపాదనలకు అనుమతి ఇవ్వడం జరిగినది. పనుల పురోగతికి సంబంధించి మంత్రి తుమ్మల జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ అధికారులను అభినందించినారు.ఖమ్మం పట్టణం లోకి ప్రవేశం కొరకు ఎంట్రీ పాయింట్లు మరియు సర్వీస్ రోడ్లు కొరకు మూడు ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించవలిసిందిగా మంత్రి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, ప్రాజెక్ట్ డైరెక్టర్ ని కోరారు.

ధంసలాపురం బోనకల్ రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లు మరియు సర్వీస్ రోడ్లు గురించి అధికారులను వివరాలు కోరగా సైట్ పరిస్థితుల ప్రకారం సర్వే చేసి నివేదిక అందజేస్తామని మరియు దాని ప్రత్యమ్నాయం వివరించడం జరిగినది.

ఖమ్మం నుండి విజయవాడ ఎన్ ఎన్ హెచ్ 163–జి (నాగపూర్ – అమరావతి కారిడార్) రహదారి మరియు ఖమ్మం నుండి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ రహదారి ఎన్ హెచ్ –365 బి జి కలిసే జంక్షన్ కొదుమూరు గ్రామం వద్ద నుండి వందనం గ్రామం వైపు మార్గాలను పరిశీలించి సర్వీస్ రోడ్లుతో కనెక్టివిటీ ఇవ్వవలసినదిగా మంత్రి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, ప్రాజెక్ట్ డైరెక్టర్ ని కోరారు. సైట్ పరిస్థితుల ప్రకారం నివేదిక అందజేస్తామని మంత్రి కి చెప్పడం జరిగినది. నిబంధనలు మేరకు నిర్ణిత దూరంలో మాత్రమే ఎంట్రీ ఎగ్జిట్లు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. కానీ స్థానిక ప్రజల విన్నపాన్ని దృష్టిలో ఉంచుకొని ఎగ్జిట్ కోసం ప్రయత్నిస్తామని, మంజూరు చేయించే భాద్యత తనదేనని కూడా హామీ ఇచ్చారు. ఈ మేరకు పలు సందర్భాలలో ఎన్ హెచ్ ఏ ఐ అధికారులతో మాట్లాడారు, కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి స్థానిక ప్రజల డిమాండ్ను తీసుకొనివెళ్ళి ఆయనను స్వయంగా కూడా కలసి ఎగ్జిట్లు మంజూరుకు కృషి చేశారు. ఫలితంగా వేంసూరు వద్ద కల్లూరు మండలం లింగాల వద్ద ఎగ్జిట్లు మంజూరయ్యాయి. వీటిని నిర్మించేందుకుగాను ప్రతిపాదిత నిధులకు ఆమోదం కూడా లభించింది. వేంసూరు వద్ద ఎగ్జిట్ కోసం రూ 47. 92 కోట్లు, లింగాల వద్ద ఎగ్జిట్ కోసం రూ. 51. 12 కోట్లు నిధులు సంబంధిత అధికారులు ఆమోదం కూడా తెలిపారు. దీనితో ఆ రెండు ప్రాంతాల్లో ఎగ్జిట్లు నిర్మించాలని స్థానిక కోరిక.

మంత్రి తుమ్మల కృషి ఫలితంగా నెరవేరింది. మూడు రహదారుల అనుసంధానం గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగంగా మొదట్లో ప్రతిపాదించిన పెనుబల్లి మండలం చింతగూడెం గ్రామం వడ ఎగ్జిట్ ఏర్పాటుతో జగ్దల్ పూర్ విజయవాడ హైవే వాహనాలతో పాటు , ఆంధ్రలోని ఎన్టీఆర్ జిల్లా వాసులతో పాటు, తెలంగాణలోని ఖమ్మం జిల్లా పెనుబల్లి పరిసర ప్రాంతాల వాహన దారులకు ఉపయోగకరంగా ఉంటుంది. తాజాగా వేంసూరు వద్ద ఎగ్జిట్ ఏర్పాటుతో సత్తుపల్లి విజయవాడ వాహన దారులకు లింగాల వడ ఎగ్జిట్ ఏర్పాటుతో కల్లూరు మధిర రహదారికి అనుసందానం కానుంది. ప్రజాక కోరిక మేరకు మంజూరైన క్రొత్త ఎగ్జిట్లతో వాణిజ్య పరంగాను, సొంత వాహనదారులకు రవాణా సౌకర్యం మెరుగు పడనుంది. ఎగ్జిట్లు చేతులోకి రావటంతో పరిసర ప్రాంతాల వారు గ్రీన్ ఫీల్డ్ హైవే పైకి చేరుకునేందుకు మార్గం సులభం అవుంతుందన్నారు.

RNI TELTEL/2022/83463
తరంగాలు
Tharangalu Daily News Paper

# పేదల ఇంటి స్థల పోరాటానికి అండ సీపీఐ(ఎం)పార్టీ...

**-సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ రెడ్డి సాంబశివ, గ్యానం వాస్సు**

**తరంగాలు ప్రతినిధి/వెంకటాపురం :-**
ఆదివాసీ గిరిజనులు నిలువ నీడకోసం(ఇంటి )స్థలం కోసం చేస్తున్న పోరాటానికి సీపీఐ(ఎం) పార్టీ అండగా ఉంటుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ రెడ్డి సాంబశివ, గ్యానం వాసు హామీని ఇచ్చారు.మండల పరిధిలోని బోదాపురం గ్రామము లో ఉన్న ప్రభుత్వ స్థలంలో సీపీఐ(ఎం)ఆలు భాక జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీలు ఇంటి స్థలాల కోసం పాకలు వేశారు.ఈ ప్రాంతాన్ని సీపీఐ(ఎం) !బృందం గురువారం పరిశీలించారు. పేదలన్యాయ పోరాటానికి పూర్తిస్థాయిలో అండగా ఉంటామని సీపీఐ(ఎం)నాయకులు అధివాడిలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ రెడ్డి సాంబశివ, గ్యానం వాసు



మాట్లాడుతూ...ప్రభుత్వ స్థలంలో కొందరు అన్యాక్రాంతం చేయాలని ప్రయత్ని స్తున్నారని.ఈ విషయాన్ని పలు మార్లు రెవెన్యూశాఖ అధికారులకు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశామన్నారు.అస్థలం ఇంటి స్థలం లేని ఆదివాసీల కు కేటాయించాలని వినతి పత్రంలో కోరినట్లు వివరించారు. కానీ ఈ స్థలాన్ని ఆదివాసీ పేదలకు కేటాయించక పోగ, ఒక రెవెన్యూశాఖ ఉద్యోగే ఆ స్థలం కబ్జా చేయాలని చూస్తుంటే అతనిపై చర్యలు తీసుకోకుండా అతనికే రెవెన్యూశాఖ అధికారులు సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. అందుకే నిలువ నీడ లేని ఆదివాసీలు ఈ ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం కోసం గుడిసెలు వేశారని వివరించారు.ఆదివాసీ ల గుడిసె పోరాటానికి సీపీఐ(ఎం)పార్టీ అండగా ఉంటుందని అధివాసీలకి హామీ ఇచ్చారు.ఈ పోరాటంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, నాయకులు పండ శ్రీను, కృష్ణ, తోటపల్లి రాము ఆదివాసీలు పాల్గొన్నారు.

# పచ్చని పల్లెల్లో గుడుంబా చిచ్చు

**-నరసింహులపేట మండలంలో జోరుగా దందా**
**-నిత్యం మత్తులో జోగుతున్న గిరిజన గ్రామాలు**
**-పక్కరాష్ట్రాల నుంచి బెల్లం, పటిక రవాణా**
**-ధనార్జనే ధ్యేయంగా కల్తీ చేస్తున్న వ్యాపారులు**
**-పట్టించుకోని ఎక్సైజ్, శాఖ అధికారులు**
**-మత్తులో చిద్రమవుతున్న జీవితాలు**

**తరంగాలు న్యూస్ /నర్సింహుల పేట**
పచ్చని పల్లెల్లో గుడుంబా చిచ్చుపెడుతోంది. చాపకింద నీరులా గుడుంబా వ్యాపారం విస్తరిస్తోంది. నర్సింహులపేట మండల వ్యాప్తంగా గుడుంబా తయారీ, అమ్మకాలు జోరందుకున్నాయి. అరికట్టాల్సిన అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించడంతో వ్యాపారులు రెచ్చిపోతున్నారు. మద్యం రేట్లు పెరగడంతో నిరుపేదలు ఎక్కువగా గుడుంబా వైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో మండలంలోని కొమ్ములవంచ శివారు ప్రాంతాల్లో, జయపురం శివారు తండలాల పరిధిలో, పెద్దనాగరం శివారు తండాలు, బొజ్జన్నపేట శివారు ప్రాంతాల్లో నల్ల బెల్లం రవాణాకు అడ్డగా తెలుస్తుంది. పైన పేర్కొన్న గ్రామాలతో పాటు మిగిలిన గ్రామాలకు గుడుంబా విక్రయాలు 'మూడు పువ్వులు ఆరు కాయలు'గా సాగుతోంది. ఆంధ్ర సరిహద్దు ప్రాంతం చిత్తూరు నుండి నల్లబెల్లం, పటిక డంప్ చేసి రాత్రివేళలో ఆటోలు, వాహనాల్లో నర్సింహులపేట మండల్లాలోని గ్రామాలకు తరలిస్తున్నారు. అటవీ ప్రాంతాల్లో స్థావరాలు ఏర్పాటు చేసుకుని గుడుంబా తయారు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్,



పోలీస్అధికారులు గుడుంబా తయారీ, అమ్మకాలపై దృష్టి సారించి అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మండల ప్రజలు ఆరోపిస్తున్నారు

**మామూళ్ల మత్తులో అధికారులు**
నర్సింహులపేట మండలంలోని వివిధ గ్రామాలలో పగలు రాత్రి అనే తేడా లేకుండా వాహనాల ద్వారా అక్రమంగా తరలించి విక్రయాలు జరుగుతున్నప్పటికీ నిఘ పెట్టాల్సిన ఎక్సైంజ్ అధికారులు మామూళ్ల మత్తులో పడి పట్టించుకోవడంలేదని ఆరోపణలు మండలాల వ్యాప్తంగా వస్తున్నాయి. నర్సింహులపేట మండలంలోని నాటు సారా పుష్కలంగా లభించడంతో తాగుడుకు బానిసలైన చిన్న భిన్నమైయి విచ్చిన్నమైన కుటుంబాలు మరెన్నో.. మా నాటు సారా తయారీకి బెల్లంతో పాటుగా పట్టికి, యూరియా, అమోనియా, నాగా స్వరం బిల్లలు, టాబ్లెట్స్.. ఇవే కాకుండా చెట్లనుండి తీసుకోబడిన కొన్ని రసాయనాలు విష పదార్థాలను కలిపి తయారు చేయడంతో అలా తయారైనటువంటి నాటు సారాను సేవించిన వ్యక్తులకు ఊపిరితిత్తులు పాడవటం క్యాన్సర్, అల్సర్ వంటి మరి ఎన్నో సమస్యలకు దారితీస్తున్నాయి. నాటు సారా బహిరంగానే విక్రయాలు జరుగుతున్నప్పటికీ ఎక్స్చేంజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో పుష్కలంగా నాటు సారా లభించడంతో అధిక మొత్తంలో సేవించిన అనారోగ్య పాలవుతున్నారు. ఒకవైపు ప్రభుత్వం గుడుంబా విక్రయలు జరిపే వ్యక్తులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయమని చెబుతున్న సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నారు.

**గిరిజన గ్రామాల్లో నాటు సారా పుష్కలం**
నిఘా పెట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో నాటు సారా వ్యాపారస్తులు గ్రామాలలో రాజ్యమేలుతున్నారు. ఎక్సైంజ్ శాఖ అధికారులు నాటు సారా స్థావరాలపై దాడులు ఎందుకు నిర్వహించడం లేదని, దాడు నిర్వహించినప్పుడు కేసులు ఎందుకు పెట్టడం లేదని తీవ్రమైన అపోహలు మండల ప్రజలకు వస్తున్నాయి. గిరిజన గ్రామాల్లో నాటు సారా పుష్కలంగా లభించడంతో తాగుడుకు బానిసలైన కొన్ని కుటుంబాలు అనారోగ్యం పాలై చిన్నాభిన్నమై విచ్చిన్నం అవుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అధికారులు నాటు సారా విక్రయాలు అరికట్టాలని నర్సింహులపేట మండలలోని వివిధ గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

# మలబార్ గోల్డ్ డైమండ్స్ వరంగల్ షోరూంలో "మైన్ డైమండ్స్" షో


**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థలలో ఒకటైన మలబార్ గోల్డ్ డైమండ్స్ తమ వరంగల్ షోరూంలో "మైన్ డైమండ్స్" షో ని ప్రారంభించింది.ఈ సంస్థ తమ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు.ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులు డాక్టర్ వాసవి రెడ్డి,మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు,పురుషుల ఆభరణాలు, ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వరంగల్ షోరూంలో 2024జూన్ 20 నుండి 25 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది అని షోరూం హెడ్ అజీశ్ అహ్మద్ మార్కెటింగ్ మేనేజర్ వంశీ తెలిపారు.వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 5% ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చనీ. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందేల ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర,ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉందనీ తెలిపారు.మలబార్




గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 10 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు. నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యు ఐ డి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐ జి ఐ, జి ఐ ఏ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది అని,విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క ఫ్లాగ్షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్. భారతదేశంలోని లోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్, నేడు 350కి పైగా షోరూములు, 14 హోల్సేల్ యూనిట్లు, కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు మరియు ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూఎస్ఏ, మిడిల్ ఈస్ట్, ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉన్నది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది డెలాయిట్ యొక్క గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్ లో 19వ స్థానం కైవసం చేసుకుందని తెలిపారు.

# పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు...

**-పట్టించుకోని అధికారులు...**



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్:**
మండలంలోని వడ్డెగూడెం లో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్న విద్యుత్ అధికారుల పర్యవేక్షణ కరువై వారి నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నాయి.దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉంటాయి.పగలు రాత్రి లేకుండా వెలుగుతుండడంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుంది. గ్రామపంచాయతీలో ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేసి ఈ సమస్య పరిష్కారం అవుతుంది. ప్రభుత్వం నిరంతరం విద్యుత్ను అందించడానికి వేల కోట్లు వెచ్చిస్తున్న విద్యుత్ను ఆదా చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఆన్ ఆఫ్ స్విచ్ లేక గ్రామపంచాయతీలకు వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి.అధికారులు స్పందించి గ్రామాల్లో వీధిలైట్లకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా మాలతి రెడ్డి జన్మదిన వేడుకలు

**-విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్ పంపిణీ**
**-వికలాంగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు**



**తరంగాలు న్యూస్ /నర్సింహులపేట**
మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పళ్ళ మాలతి రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమల యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు కాసా యాకన్న, కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ తినిపించుకున్నారు. అనంతరం విద్యార్థులకు బుక్స్, పెన్నులు మరియు వికలాంగులకు పండ్లు, బెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు వేడుకలను మరి ఎన్నో చేసుకోవాలని మరియు కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవిలో ఉండాలని పలువురు పేర్కొన్నారు. అనంతరం పెద్దనాగరం స్టేజ్ గ్రామంలో ఆమె జన్మదినం సందర్భంగా పలువురు కార్యకర్తల అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పెద్ద నాగారం స్టేజ్ మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దోమల యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు కాసా యాకన్న, పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు మందసత్యం, నిమ్మల శ్రీను, కొంపల్లి యాకన్న, యాకూబ్, యాకయ్య, తదితరులు ఉన్నారు.ద

# ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన

**-వివిధ సంఘాల నేతలు....**



**తరంగాలు: వరంగల్ ప్రతినిధి /**
నూతనంగా ఎన్నికైన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ను వివిధ ప్రజా సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ సత్కారం చేసారు. స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి సమక్షంలో నూతనంగా ఎంపీ గా ఎన్నికైన డాక్టర్ కడియం కావ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన వివిధ ప్రజా సంఘాలు వీటిలో భారత్ బచావో ఇంటలెక్చువల్ ఫోరం,భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ యువజన సంఘం తో పాటు వివిధ ప్రజా సంఘాలు పాల్గొని వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం వారితో ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ మరో మారు అన్ని ప్రజాల సంఘాలతో చర్చించి నగరంలోని సమస్యలు పరిష్కరించేలా సహకరిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇంట్వరలెక్చువల్ ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి,భారత్ బచావో నాయకులు రామబ్రహ్మం, వేణుగోపాల్ రెడ్డి,రాజ్ మహమ్మద్, ఓం బ్రహ్మం,డి ప్రవీణ్ డి సాంబయ్య, బొమ్మల అంబేద్కర్,డాక్టర్ బి సురేష్,పరుశురాం సురేందర్, జక్కుల రాజు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి బట్టి

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అధికారులతో సమావేశం నిర్వహించారు. సింగరేణి సంస్థ పరిధిలో ఉన్న అన్ని బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించమని కోరుతున్నాం. శుక్రవారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని కలిసి ఇదే విషయం విన్నవించబోతున్నాం. తెలంగాణ ప్రాంతంలో ఉన్న అతి ముఖ్యమైన, కొంగు బంగారం అయిన సింగరేణి సంస్థ భవిష్యత్తు కొనసాగాలంటే కొత్త గనులు రావడం తప్పనిసరి. ఈ గనులను వేలంపాట ద్వారా కాక నేరుగా ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణికి కేటాయించమని అడుగుతున్నాం.కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర నికి చెందిన వారు కనుక ప్రత్యేక చొరవ తీసుకోవాలని, అవసరమైతే ప్రధానమంత్రి తో అఖిలపక్షం ద్వారా కలవడానికి సహకరించాలని కోరుతున్నాం. అఖిలపక్షం ద్వారా ప్రధానమంత్రిని మేము వేడుకోవటానికి సిద్ధంగా ఉన్నాం.మా ప్రాంతం గనులు మాకు ఇవ్వండి అని అడగడానికి మాకు ఎటువంటి భేషజాలు లేవు.ఇటీవల వేలం పాటలో పెట్టిన సత్తుపల్లి కోయగూడెం ఓపెన్ కాస్ట్ గనుల వేలం పాటదారులు ఇప్పటివరకు ఆ గనులను చేపట్టలేదు, కనుక వాటిని సింగరేణి సంస్థకు



కేటాయించాలని కోరుతున్నాం. 2015లోమైన్స్ అండ్ మినరల్స్ ఆక్ట్ కు సవరణ చేసినప్పుడు నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం మద్దతు ఇచ్చిందని, ఇప్పుడు దానికి భిన్నంగా వేలం పాటలు నిర్వహించకూడదు అంటున్నారని ఇది చాలా విడ్డూరంగా ఉందన్నారు. వేలంపాటలో పాల్గొనకూడదు అని ఒక పక్క నిర్ణయం తీసుకొని సింగరేణిని పక్కకు ఉంచిన నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులు, తమకు అత్యంత సన్నిహిత మైన ఆరో, అవంతిక సంస్థలకు కోయగూడెం, సత్తుపల్లి బ్లాకులు దక్కే విధంగా ఏర్పాటు చేశారు.ఇక్కడ వేలంపాటలో పాల్గొనకూడదని నిర్ణయం తీసుకొని ఒడిస్సాలో మాత్రం వేలంపాటలో పాల్గొనాలని నిర్ణయించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం ఇకనైనా మానుకోవాలని, వారి పాలనలో సింగరేణి విధ్వంసానికి గురైందని, గనులు మూతపడ్డాయని కొత్త గనులు రాలేదని, కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది అన్నారు. సింగరేణి సంస్థను, సింగరేణి ఆస్తులను, సింగరేణి ప్రాంత కొత్త గనులను కాపాడుకోవడం కోసం తాము పూర్తిస్థాయిలో కృషి చేస్తామని, ఇప్పటికే గత ప్రభుత్వ బొగ్గు శాఖ మంత్రిని తాను కలిసానని, ఇప్పుడు కూడా ప్రస్తుత బొగ్గు శాఖ మంత్రిని అవసరమైతే ప్రధానినీ కలవడానికి వేడుకోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ, కోల్ ఇండియా కంటే మెరుగైన పనితీరు గలది సింగరేణి తెలంగాణ వెలుగుల ఖని గతంలో ఒరిస్సా రాష్ట్రంలోని బొగ్గు గనిని, వేలం లేకుండా సింగరేణి కి ఇచ్చారు.. ఇప్పుడు అదే విధంగా ఇవ్వాలని అడుగుతున్నాం. తెలంగాణ లోని బొగ్గు గనులు సింగరేణి కే కేటాయించాలని అడుగుతున్నాం. సింగరేణికి సాధ్యం కాని గనుల వేలం వేసుకోవాలి.తెలంగాణ ప్రజల గుండెచప్పుడు సింగరేణి ఎన్నో లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించింది సింగరేణి సింగరేణి దివాళా తీసే విధంగా జరుగుతున్న కుట్రను క్షమించం.సింగరేణికి అన్యాయం చేస్తే చరిత్ర క్షమించదన్నారు.

## రేవూరి ప్రకాష్ రెడ్డి కి వినతి పత్రం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

510 జీవోలో వేతనాలు పెంచాలని వినతి పత్రం ఇచ్చిన ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల బ్లడ్ బ్యాంక్ కు వచ్చిన సందర్భంలో చల్లా రోజా ఆధ్వర్యంలో వారు 510 జీవోలో 4000 కుటుంబాలకు వేతనాలు పెంచాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రోజా మాట్లాడుతూ 510 జీవోలో 4000 కుటుంబాలకు అన్యాయం జరిగిందని వెంటనే జీవోను సవరణ చేసి నాలుగు వేల కుటుంబాలకు వేతనాలు పెంచాలని,వేతనాలను ప్రతి నెల ఒకటో తారీఖున రెగ్యులర్ ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నారు అదే విధంగా జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ప్రతి నెల 1వ తేదీనే వేతనాలు ఇవ్వాలని చెప్పారు .ఇటీ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా (ఏఐటియుసి) ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బత్తుల విష్ణుమూర్తి, బ్లడ్ బ్యాంక్ డాటా ఎంట్రీ ఆపరేటర్ చల్లా రోజా ,స్టాఫ్ నర్సు సంగాల ప్రమీల , ల్యాబ్ టెక్నీషియన్లు సుమలత,ప్రశాంత్,ల్యాబ్ అటెండెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో నులిపురుగు మందుల ను విద్యార్థుల కు వేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**

ఈరోజు అనగా 20. 6. 2024న జాతీయ నులిపురుగుల కార్యక్రమం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ పాలవంచ నందు నిర్వహించబడినది, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జితేష్ వి .పాటిల్ భద్రాద్రి, కొత్తగూడెం , ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ పిల్లలందరూ ఆరోగ్యం మరియు విద్య మీద శ్రద్ధ వహించాలని ప్రతి ఒక్కరూ శుభ్రత ,పరిశుభ్రతను పాటించాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని ,తెలియజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా శ్రీ కె. చంద్రశేఖర్ గారు జెడ్పీ చైర్మన్ ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతి ఒక్కరూ చదువుకొని దేశం కొరకు పాటుపడాలని తెలియజేశారు ,ఈరోజు 200 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు, ఈ కార్యక్రమంలో వి. విజేత ,పి. దుర్గా , జె .దుర్గ , ఎన్.క్రాంతి బి. నాగేశ్వరరావు పాల్గొన్నారు. మరియు వైద్య ఆరోగ్య శాఖ తరపున ఇంచార్జి డి.ఎం. అండ్ హెచ్ .ఓ .డాక్టర్. ఎల్. భాస్కర్ గారు మరియు డిప్యూటీ డి.ఎం. అండ్ .హెచ్ .ఓ .డాక్టర్ సుకృత గారు ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మధువరన్ గారు, డాక్టర్ బాలాజీ గారు, సి. హెచ్. ఓ. నాగభూషణం గారు డిప్యూటీ డెమో, ఎం.డి .ఫయాజ్ మొహిద్దీన్ గారు పాల్గొన్నారు.

## ఘనంగా గజ్జల రామ్ కిషన్ జన్మదిన వేడుకలు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

గురువారం టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు,ఉద్యోగుల జేఏసి చైర్మన్ గజ్జల రామ్ కిషన్ జన్మదిన సందర్భంగా వరంగల్ నగరం లోని డాన్ బాస్కో అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు అనాధ పిల్లల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని సంఘ నాయకులు తమ పుట్టినరోజు కానీ పెళ్లిరోజు వేడుకలను ఇలా జరుపుకోవాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా సంఘ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాజె వేణుగోపాల్ కార్యదర్శి పాలకుర్తి సదానందం కోశాధికారి లావుడియా హేమానాయక్ సహాధ్యక్షులు,అధ్యక్షులు గద్దల రాజు,పోలసాని దుర్గారావు, ఇంద్రసేనారెడ్డి,సహాయ కార్యదర్శులు రామకృష్ణ చిరంజీవి, ప్రచార కార్యదర్శి శంకేసి రాజేష్, గజ్జల కుమారస్వామి, సత్య నారాయణ,గణేష్ ,ఐ సి డి ఎస్ నాయకులు కుమారస్వామి ,ప్రవీణ్, తెలంగాణ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రాష్ట్ర అధ్యక్షులు జగన్నాథం ప్రవీణ్, తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సాంబయ్య ,మల్లేశం జిల్లా నాయకులు వెంకన్న ప్రశాంత్, కరుణాకర్ రెడ్డి, చందు, సతీష్, నాగేశ్వరరావు కిషన్ నాయక్, లింగమూర్తి, ఆనందరావు శుక్రుమియా, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, తాలూకా అధ్యక్ష కార్యదర్శులు, వివిధ డిపార్ట్మెంట్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు ,సంఘ నాయకులు హాజరై శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు.

# యోగా తో శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది

**- డాక్టర్ కూరపాటి రమేష్**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

న్యూ లైఫ్ వెల్నెస్ క్లినిక్స్, ఎఫ్ 8 టి క్లినిక్స్ రంగాల నిపుణులు కలిసి యోగ దినోత్సవం సందర్భంగా బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో యోగా తో ప్రయోజనాలను తెలియజేశారు.వైద్యనిపుణులుగా, శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో యోగా చాలా ఉపయోగపడుతుందని తెలిపారు.మన సమాజం యోగాను కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా సమగ్ర ఆరోగ్యాన్ని పెంపొందించడంలో ఒక పద్ధతిగా స్వీకరించవలసిన సమయం వచ్చింది. ఈ యోగా దినోత్సవంలో, మన ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో యోగాను మన రోజువారీ జీవితంలో అనుసరించడానికి కట్టుబడాలన్నారు. న్యూ లైఫ్ వెల్నెస్ క్లినిక్స్ కూరపాటి హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ కూరపాటి రమేష్ సర్జన్ మాట్లాడుతూ....శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో యోగా ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఇది సౌకర్యాన్ని పెంచుతుంది, కండరాలను బలపరుస్తుంది, శ్వాసక్రియ పనితీరును మెరుగుపరుస్తుంది. శస్త్రచికిత్సల నుండి కోలుకునే రోగుల కోసం, సున్నితమైన యోగా పద్ధతులను అనుసరించడం ద్వారా రక్త ప్రసరణ మెరుగుపడి, ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. ఎఫ్ 8 టి క్లినిక్స్ డాక్టర్ భగీరథ్ అత్తే కార్డియాలజిస్ట్ మాట్లాడుతూ....కార్డియోవాస్కులర్ ఆరోగ్యం జీవనశైలి




ఎంపికల ద్వారా ప్రభావితమవుతుంది. యోగా ఒత్తిడిని తగ్గిస్తుంది, రక్తపోటును తగ్గిస్తుంది, గుండె దడ పటుత్వాన్ని మెరుగుపరుస్తుంది. ఈ లాభాలు మొత్తం కలిపి గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి. యోగాను క్రమం తప్పకుండా ఆచరించడం ద్వారా గుండె వ్యాధులను నివారించడానికి సహాయపడుతుందని ఇది ప్రతి ఒక్కరి గుండెకు మిత్రమైన పద్ధతి."అన్నారు.మధుమేహం వంటి దీర్ఘకాలిక స్థితులను నిర్వహించడం సవాలుగా ఉంటుంది. యోగా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది బరువు నిర్వహణలో ఎండోక్రైన్ రుగ్మతలతో సంభంధిత సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుందని అన్నారు. డాక్టర్ కూరపాటి రాధిక -గైనకాలజిస్ట్ కూరపాటి హాస్పిటల్స్ మాట్లాడుతూ....స్త్రీల ఆరోగ్య సమస్యలు, మెన్రువల్ డిసార్డర్స్,గర్భధారణ,మెనోపాజ్ లాంటి సమస్యలను యోగా సానుకూలంగా ప్రభావితం చేస్తుందని,పి.ఎం.ఎస్ లక్షణాలను తగ్గించడంలో, ప్రసవ నొప్పిని తగ్గించడంలో మెనోపాజ్ లక్షణాలను నిర్వహించడంలో ఇది సహాయపడుతుంది. ప్రీనాటల్ యోగా ప్రత్యేకంగా ప్రసవానికి శరీరాన్ని సన్నద్ధం చేయడంలో ప్రసవానంతర పునరుద్ధరణను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. జీవితంలోని అన్ని దశల్లో స్త్రీలు యోగాను అనుసరించవలసినదిగాసిఫార్సు చేస్తున్నాను." అని అన్నారు.

# జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్ష.

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**

సన్న కారు రైతులను లాభదాయక సాగు పద్ధతులపై ప్రోత్సహించాలి.జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

గురువారం రోజు ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సన్నకారు రైతులతో కొత్త తరహాలో వ్యవసాయం చేయించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచే దిశలో వ్యవసాయ విస్తరణ అధికారులు కృషి చేయాలని కోరారు. మునగ సాగు ద్వారా, మునగ కాయలు పండించి ఒక ఎకరంలో వరి సాగు కన్నా అధిక ఆదాయం సాధించవచ్చని,కామారెడ్డి జిల్లాలో నిరూపణ అయిందని, ప్రతి వ్యవసాయ అధికారి కనీసం ఒక రైతును ఆ దిశలో ప్రోత్సహించాలని ఆదేశించారు. మునగ సాగు ఒక ఎకరంలో చేపట్టి, వాటికి నీటి సరఫరాకై నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవాలని, మునగ చెట్లు నాటుటకు గుంటలు, నీటి కుంటలు




తవ్వుటకు ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం సాయం చేస్తుందని, మునగ చెట్లకు రక్షణగా చుట్టూ టేకు చెట్లు ఏర్పాటు చేసుకోవాలని, నీటి కుంటలలో అజోల్ల నాచు పెంపకం ద్వారా ఆదాయం పొందవచ్చని, అలాగే నీటి కుంటలలో కొర్రమీను పిల్లలను వేసి వాటి పెంపకం ద్వారా ఆదాయం పొందవచ్చని తెలిపారు. వరి సాగు రైతులకు అంతగా లాభదాయకం కాని పరిస్థితుల్లో ఆయిల్ ఫామ్ అంతర్ పంటగా వేసుకోవచ్చని, ఆయిల్ ఫామ్ మొక్కల మధ్య అరటి సాగు చేసుకోవచ్చని, తెలిపారు. తేనెటీగల పెంపకం చేపట్టడం ద్వారా రైతుల ఆదాయం రెట్టింపు చేసేలా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, జిల్లా మార్కెట్ అధికారి సునీత, జిల్లా విత్తన అభివృద్ధి సంస్థ అధికారి బిక్షం, ఏడిఏ రవికుమార్, ఏవో దీపక్, మండల వ్యవసాయ అధికారులు, మండల విస్తరణ అధికారులు పాల్గొన్నారు.




# లక్కీభాస్కర్‌తో వస్తున్న దుల్కర్

విభిన్న భాషల్లో సినిమాలు చేస్తూ నటుడిగా జాతీయ స్థాయిలో చక్కని గుర్తింపు సొంతం చేసుకున్నారు దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ 'మహానటి', 'సీతారామం' లాంటి చిత్రాలతో విజయాలను అందుకున్నారు. ఆయన తాజాగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంట్టంల్గ÷న్‌మెంట్స్ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తోంది. 'లక్కీ భాస్కర్' చిత్రంలో బ్యాంక్ క్యాషియర్‌గా మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుల్కర్ సల్మాన్ కనిపించ నున్నారు. ఈ చిత్రం నుంచి 'కోపాలు చాలండి శ్రీమతి గారు...కొంచెం కూల్ అవ్వండి మేడం గారు' అంటూ సాగే గీతాన్ని యూనిట్ బుధవారం విడుదల చేసింది. జీవీ ప్రకాశ్ కుమార్ ప్రత్యేక శైలిలో స్వరపరిచిన ఈ గీతాన్ని విశాల్ మిశ్రా, శ్వేతా మోహన్‌లు ఆలపించారు. శ్రీమణి సాహిత్యం ఈ గీతానికి ప్రత్యేకాకర్షణగా నిలిచింది. దుల్కర్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: నిమిష్ రవి, ఎడిటర్:నవీన్ నూలి

# పుష్ప రిలీజ్ రోజే ఛావా విడుదల

## రెంటిలోనూ రష్మికే హీరోయిన్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న కలిసి నటిస్తున్న సినిమా 'పుష్ప – 2 ది రూల్'. సుకుమార్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 15న రిలీజ్ కాలవాల్సి ఉండగా, షూటింగ్ ఆలస్యంతో డిసెంబర్ 6కు మార్చారు. అయితే, రష్మిక మాత్రం ఈ విషయంలో అసంతృప్తిగా ఉన్నారట. ఎందుకు అంటే.'ఛావా' కూడా అదేరోజు.. రిలీజ్ కాబోతోంది. పుష్ప' సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయిపోయింది రష్మిక. దీంతో ఆమె ఫాలోయింగ్ పెరిగిపోయింది. ఆ సినిమా తర్వాత వరుస అవాకాశాలతో దూసుకుపోతోంది. పుష్ప తర్వాత మరో భారీ హిట్ సినిమా 'యానిమల్'. దీంతో రష్మికకు బాలీవుడ్ లో కూడా విపరీతమైన ఫాలోయింగ్ పెరిగిపోయింది. వరుస ప్రాజెక్ట్ లతో బిజీ బిజీగా ఉంది. విక్కీ కౌశల్ తో ఆమె నటించిన సినిమా 'ఛావా'. ఛత్రపతి శివాజి జీవిత కథ ఆధారంగా ఈసినిమా తెరకెక్కుతోంది. అయితే, ఆ సినిమా కూడా డిసెంబర్ 6నే రిలీజ్ అవుతుందట. దీంతో రెండు సినిమాల మధ్య పోటీ ఉంటుందని, ఏదో ఒక సినిమాపై ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని భావిస్తున్నారట రష్మిక. రెండు సినిమాలపై భారీ అంచనాలు ఉన్నాయి. 'పుష్ప' ఇప్పటికే బాలీవుడ్ ని షేక్ చేయడం, ఛత్రపతి శివాజీ లాంటి పవర్ ఫుల్ కథ కావడంతో రెండు సినిమాలపై భారీ అంచనాలు ఉన్నాయి ప్రేక్షకుల్లో. రెండు సినిమాల మధ్య పోటీ ఉంటుందని అనుకుంటున్నారట. అయితే బీ టౌన్ లో వినిపిస్తున్న మరో వార్త ఏంటంటే? 'ఛావా' సినిమాని పోస్ట్ పోన్ చేసే యోచనలో ఉన్నారట మేకర్స్. పుష్ప – 2' సినిమా నుంచి రిలీజైన రెండు పాటలు, అల్లు అర్జున్ లుక్ అన్నీ ప్రేక్షకులను తెగ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా బన్నీ ఫ్యాన్స్ అయితే ఫిదా అయిపోయారు. దీంతో ఎప్పుడెప్పుడు సినిమా రిలీజ్ అవుతుందా అని వెయిట్ చేశారు చాలామంది. అయితే, ఇప్పుడు దాన్ని పోస్ట్ పోన్ చేస్తూ ప్రకటించారు. దానికి కారణం కూడా చెప్పింది మైత్రీ మూవీ మేకర్స్. సినిమా షూటింగ్ ఇంకా పెండింగ్ ఉందని, పోస్ట్ ప్రొడక్షన్ కి కూడా టైం పడుతుందని, క్వాలిటీ సినిమాని ప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశంతోనే సినిమా పోస్ట్ పోన్ చేసినట్లు చెప్పింది. సుకుమార్ దర్శకత్వం వహించిన 'పుష్ప' బాక్సాఆఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. అటు నార్త్ లో కూడా ఈసినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాలో అల్లు అర్జున్, రష్మిక మందన్న జంటగా నటించారు. 'పుష్ప 2'లో మలయాళ స్టార్ హీరో ఫహాద్ ఫాజిల్, కన్నడ హీరో ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దేవి శ్రీప్రసాద్ సంగీతాన్ని అందించారు. ఇప్పటికే రిలీజైన రెండు పాటలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి.

# అమ్మాయి అయితే అంత దిగజారాలా..?

## మండిపడ్డ చిరుత బ్యూటీ.. ఏంజరిగిందంటే




బాలీవుడ్ గురించి నిత్యం ఎదో ఒక విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి. ఇప్పటికే అక్కడ నేపాటిజం ఎక్కువగా ఉంటుంది అనే విమర్శలు ఉన్నాయి. అలాగే అక్కడ లింగవివక్ష పై కూడా చాలా మంది మాట్లాడారు. సినీ సెలబ్రేటీలు కూడా బాలీవుడ్ లో లింగ వివక్ష పై మాట్లాడారు. మేల్ డామినేటెడె ఇండస్ట్రీ అని గతంలో చాలా మంది ముద్దుగుమ్మలు మీడియా ముందు మాట్లాడారు. పారితోషికం విషయంలోనూ మెల్ డామినేషన్ ఉంటుందని చాలా మంది హీరోయిన్లు మండిపడుతున్నారు. కంగనా రనౌత్, దీపిక పదుకొణే, కరీనా కపూర్, విద్యాబాలన్, ప్రియాంక చోప్రా లాంటి వాళ్ళు చాలా సందర్భాల్లో లింగ వివక్ష పై కామెంట్స్ చేశారు కంగనా రనౌత్ అయితే చాలా సార్లు దీని పై మండిపడింది. లింగ వివక్ష కారణంగా తాను ఎంతో ఇబ్బంది పడ్డాను అని తెలిపింది. అలాగే తాను చాలా ఆఫర్స్ కూడా కోల్పోయాను అని తెలిపింది కంగన. ఇప్పుడు కంగన మాదిరిగానే మరో ముద్దుగుమ్మ కూడా బాలీవుడ్ లో లింగ వివక్ష పై మాట్లాడింది. ఆమె ఎవరో కాదు హీరోయిన్ చిరుత సినిమా హీరోయిన్ నేహాశర్మ. మెల్ డామినేషన్ గురించి నేహా శర్మ మాట్లాడుతూ.. లింగవివక్ష కారణంగా తాను చాలా ఇబ్బందిపడుతున్నట్టు తెలిపింది. తనలానే చాలా మంది అవకాశాలు లేక ఖాళీగా ఉండాల్సి వస్తుందని ఆమె ఆరోపించింది. మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారు. కానీ మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అవకాశాల కోసం రాజీపడాలా.? మహిళా అయితే అంత దిగజారాల్సిన పని ఉందా.? హీరోలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం వేన ఏకారణం ఏంటి.? అని ప్రశ్నించింది. అలాగే మహిళలు ఈ రకమైన వివక్షను అన్ని రంగాల్లో ఎదుర్కుంటున్నారు. ఇదొక సామాజిక సమస్యలా మారిపోయింది. ముఖ్యంగా సినీ ఇండస్ట్రీలో కాంప్రమైజ్ అనేది ఎక్కువగా వినిపిస్తుంది. వందలో 80 శాతంమంది మహిళల గురించి ఇలానే ఆలోచిస్తున్నారు. ఇది మారాలి. మహిళల విలువను గుర్తించాలి. బాలీవుడ్ లో అసమానత అనే సంకెళ్ల నుంచి మహిళలంతా విముక్తి పొందాలి అని చెప్పుకొచ్చింది. నేహా శర్మ చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. నేహా శర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. రామ్ చరణ్ హీరోగా నటించిన చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ తర్వాత బాలీవుడ్ లో సినిమాలు చేసింది. ప్రస్తుతం బాలీవుడ్ లోనూ ఆఫర్స్ లేక ఎదురుచూస్తుంది ఈ అమ్మడు.

# నయనతార రూట్‌లో త్రిష..

## ఆర్జే బాలాజీతో కొత్త సినిమా..!

తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని బ్యూటీ త్రిష మరోవైపు డైరెక్టర్ కమ్ యాక్టర్‌గా తనకంటూ ప్రత్యేక ఫాలోవర్లను సంపాదించుకున్నాడు ఆర్జే బాలాజీ. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందంటే ఎలా ఉంటుంది. అలాంటి క్రేజీ అప్‌డేట్ ఇప్పుడు నెట్టింట రౌండప్ చేస్తోంది. ఆర్జే బాలాజీ డైరెక్షన్‌లో రాబోతున్న కొత్త చిత్రం ఈ మూవీ ఫాంటసీ డివైన్ ఫిల్మ్‌గా లైన్‌లో తెరకెక్కనుంది. ఈ మూవీలో నయనతార కీలక పాత్రలో నటించింది. నయనతార పోషించిన పాత్రలో అమ్మన్ (అమ్మవారి)గా త్రిష కనిపించనుంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన రానుందట. త్రిష మరోవైపు అజిత్ కుమార్ నటిస్తున్న లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**